


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 240, పేజీలు - 09

గురువారం, డిసెంబర్ 07, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati




# రేవంత్ అను నేను..

**- ఒంటిగంటకు సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణం - ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అనుముల రేవంత రెడ్డి అను నేను.. అంటూ తెలంగాణ రెండో సీఎంగా నేడు ప్రమాణస్వీకారం చేయనున్నారు. తెలంగాణ సీఎంగా బాధ్యతలు చేపట్టనున్నారు. తెలంగాణ కొత్త సీఎం ప్రమాణస్వీకారోత్సవ సభ హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరగనుంది. ఈ సభకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు అధికారులు. ఎల్బీ స్టేడియంలో శానిటేషన్ ఏర్పాట్లపై జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్. ఈ కార్యక్రమంలో ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ దొత్రే, చీఫ్ వెటర్నరీ డాక్టర్ అబ్దుల్ వాకీల్, అడిషనల్ కమిషనర్లు స్నేహ శబరిష్, యాదగిరిరావు, ఉపేందర్‌రెడ్డి, సీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ పద్మజ పాల్గొన్నారు. నేడు మధ్యాహ్నం ఒంటి గంటకు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ప్రమాణస్వీకారం చేయనున్నారు రేవంత్‌రెడ్డి. ముందుగా ఉదయం 10గంటలకు ప్రమాణస్వీకారం చేయాలని భావించారు. కానీ ఆ సమయాన్ని మార్చి మధ్యాహ్నం ఒంటిగంటకు మార్చారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే హాజరవుతారని తెలుస్తోంది. రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం తర్వాత కృతజ్ఞత సభను కూడా ఏర్పాటు చేస్తారని తెలుస్తోంది. రేవంత్‌రెడ్డి స్పీచ్ కూడా ఉంటుందని సమాచారం. ఈనెల 9న కృతజ్ఞత సభ పెట్టుకోవాలని భావించారు. కానీ ఈ నిర్ణయాన్ని మార్చుకుని నేడే ప్రమాణస్వీకార సభ, కృతజ్ఞత సభ నిర్వహించేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు.
మంగళవారం తెలంగాణ సీఎంగా రేవంత్‌రెడ్డి పేరును ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ ప్రకటించారు. ఆ తర్వాత రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం నుంచి పిలుపువచ్చింది. వెంటనే ఢిల్లీ బయల్దేరి వెళ్లారు రేవంత్‌రెడ్డి. మంగళవారం రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలను కలుస్తున్నారు. నేటి ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పెద్దలు ఆహ్వానిస్తున్నారు

6లో



## పాక్ ఆక్రమిత కశ్మీర్
# ముమ్మాటికీ మనదే

**- పార్లమెంట్‌లో అమిత్‌షా కీలక ప్రకటన**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌పై కీలక ప్రకటన చేశారు. అది ముమ్మాటికీ భారత్‌దేనని పార్లమెంట్ సాక్షిగా తేల్చి చెప్పారు. 70 ఏళ్లుగా హక్కులు కోల్పోయిన వారికి న్యాయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. అప్పటి ప్రధాని నెహ్రూ తప్పు చేయకపోయుంటే..ఇప్పుడు ఈ పిఓకే సమస్య ఉండేదే కాదని విమర్శించారు. జమ్ముకశ్మీర్‌లో 24 నియోజకవర్గాలను పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ కే రిజర్వ్ చేసినట్టు స్పష్టం చేశారు. జమ్ము కాశ్మీర్ రి ఆర్గనైజేషన్ బిల్ ని ప్రవేశపెడుతున్న సమయంలో ఈ వ్యాఖ్యలు చేశారు అమిత్ షా. జమ్ములో గతంలో 37 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా ఇప్పుడు ఆ సంఖ్యని 43కి పెంచుతున్నట్టు వెల్లడించారు. కశ్మీర్‌లో గతంలో 46 స్థానాలుండగా ఆ సంఖ్య ఇప్పుడు 47కి పెరిగింది. కశ్మీరీ పండిట్‌లు చెల్లాచెదురైపోయారని, సొంత దేశంలోనే శరణార్థులుగా జీవించాల్సి వచ్చిందని మండి పడ్డారు. వాళ్లందరికీ హక్కులు ఇచ్చేందుకే ఈ బిల్‌ని

6లో

## నిరాశ చెందవద్దు,
# త్వరలోనే మంచిరోజులు

**- సిరిసిల్లలో పర్యటించిన కేటీఆర్**
**- గెలిపించిన సిరిసిల్లవాసులకు కృతజ్ఞతలు**
**- మాట నిలబెట్టుకున్నానన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్**



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) పవర్ పాలిటిక్స్‌లో గెలుపోటములు సహజమని ఓడిపోయామని బాధపడాల్సిన, భయపడాల్సిన పరిస్థితి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఅర్ అభిప్రాయపడ్డారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సిరిసిల్లలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి కేటీఆర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడిన కేటీఆర్ వారికి ధైర్యం చెప్పారు. సిరిసిల్ల నుంచి సుమారు 30 వేల ఓట్ల మెజారిటీతో తనను గెలిపించిన ప్రజలకు కేటీఆర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఎవరెన్ని రకాలుగా ప్రలోభాలు, కుట్రలు చేసినప్పటికీ సిరిసిల్ల ప్రజలు మాత్రం అభివృద్ధికే పట్టం కట్టారని అభిప్రాయపడ్డారు. ఎన్నికలలో గెలుపోటములు సహజమన్న కేటీఆర్ నిరాశ పడాల్సిన అవసరం లేదని కార్యకర్తలలో ధైర్యం నూరిపోశారు. ప్రత్యేక పరిస్థితుల్లో ఇలాంటి ఫలితాలు వచ్చాయని అభిప్రాయపడ్డారు. ఉద్యమాల నుంచి వచ్చిన పార్టీకి పోరాటాలు చేయడం కొత్తేమీ కాదన్న కేటీఆర్ కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజల పక్షాన ప్రజాగొంతుకై పోరాడుదామని కార్యకర్తలకు నిర్దేశించారు. ప్రజలు మనకు రెండుసార్లు ఛాన్స్ ఇచ్చారని, ఇది తాత్కాలిక స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని అభిప్రాయపడ్డారు. మరోవైపు తెలంగాణలో

6లో

## చంద్రబాబుతో
# పవన్ భేటీ

**- అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలపై చర్చ**



హైదరాబాద్ / అమరావతి (ప్రశ్న న్యూస్) జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ చంద్రబాబుతో మరోసారి భేటీ అయ్యారు. హైదరాబాద్ లోని చంద్రబాబు నివాసంలో ఈ భేటీ జరిగింది. పవన్ తో పాటు నాదెండ్ల మనోహర్ ఉన్నారు. వర్షాల కారణంగా పాదయాత్రకు విరామం ఇచ్చి హైదరాబాద్ వచ్చిన నారా లోకేష్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. వచ్చే మార్చిలోనే సాధారణ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో .. కూటమిగా చేయాల్సిన పనులు, సీట్ల సర్దుబాటు, ఇతర ఎన్నికల వ్యూహాలపై వీరు మాట్లాడుకున్నట్లుగా తెలుస్తోంది. చంద్రబాబు జైలు నుంచి విడుదలైన తర్వాత పవన్ కల్యాణ్ మొదటి సారి

6లో

## ప్రభుత్వం బాగా చూసుకుందనే
# మాట రావాలి

**- తుపానుపై రివ్యూలో**
## సీఎం జగన్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వరద బాధితుల స్థానంలో మనం ఉంటే ఎలాంటి సహాయాన్ని ఆశిస్తామో అలాంటి సాయాన్నే బాధితులకు అందించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏపీలో తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా తుపాను వల్ల కలిగిన నష్టం, పునరావాస చర్యలు, నష్టం అంచనాలు తదితర అంశాలపై జగన్ అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం తుపాను బలహీనపడి అల్పపీడనంగా మారింది. తుపాను వల్ల భారీ వర్షాలు పడ్డాయి. అధికారులంతా మీమీ ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులను తీసుకురావడంపై దృష్టి పెట్టాలి. బాధితులపట్ల సానుభూతితో వ్యవహరించండి. బాధితుల స్థానంలో మనం ఉంటే ఎలాంటి సహాయాన్ని ఆశిస్తామో ఆ తరహా సహాయం వారికి అందించాలి. రూ.10లు ఎక్కువైనా పర్వాలేదు, వారికి మంచి సహాయం అందాలి. ఇంత కష్టంలో కూడా బాగా చూసుకున్నారనే మాట రావాలి. పరిహారం అందించడం పట్ల సానుభూతితో ఉండండి. దెబ్బతిన్న ఇళ్ల విషయంలో కాని, క్యాంపులనుంచి ప్రజలను తిరిగి వెళ్తున్న సందర్భంలోకాని వారికి ఇవ్వాల్సిన సహాయం వారికి ఇవ్వాలి. రేషన్ పంపిణీలో కూడా ఎలాంటి లోపం ఉండకూడదు. పంట పొలాల్లో ఉన్న

6లో

## ఏపీకి కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు

**- ఓటర్ల జాబితా అవకతవకలపై పూర్తి స్థాయి పరిశీలన**




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియడంతో ఏపీతో పాటు వచ్చే ఏడాది పెండింగ్ లో ఉన్న రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, సార్వత్రిక ఎన్నికలకు ఈసీ రంగం సిద్ధం చేస్తోంది. ఇందుకోసం ఏపీలో ఈ నెలలో రెండు రోజుల పాటు పర్యటించబోతోంది. ఇప్పటికే రాష్ట్రంలో ఓటర్ల నమోదు, తొలగింపు ప్రక్రియపై భారీ ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈసీ టూర్ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నెల 22, 23 తేదీల్లో రాష్ట్రంలో

6లో

## కేసీఆర్ కోసం తరలివచ్చిన
# చింతమడక



**గజ్వేల్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును బుధవారం చింతమడక వాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి కలిశారు. ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రం (ఫాంహౌస్)లో కేసీఆర్‌ను కలిసి తమ సంఘీభావం తెలియజేశారు. కేసీఆర్‌కు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చింతమడక గ్రామస్థులకు కేసీఆర్ ధన్యవాదాలు తెలిపారు. కేసీఆర్ వెంట హరీశ్ రావు, పలువురు బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.కాగా, తమ అభిమాన నేత కేసీఆర్‌ను చూసేందుకు గత మూడు రోజులుగా ఎర్రవెల్లి నివాసానికి పార్టీ నేతలు, ప్రజలు, ఇతర ప్రముఖులు పెద్ద ఎత్తున చేరుకుంటున్నారు. బుధవారం చింతమడక గ్రామం నుంచి వేలాదిగా ప్రజలు తమ సొంత గ్రామ బిడ్డను చూసేందుకు ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్నారు.అధినేత కేసీఆర్‌ను చూడగానే జయ జయ ద్వానాలు చేశారు. వారిలో గూడుకట్టుకున్న అభిమానం ఒక్కసారిగా పెల్లుబికింది. కేసీఆర్‌ను చూసిన వారి అభిమానం కట్టలు తెంచుకుంది. పెద్ద యెత్తున జై తెలంగాణ.. జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తూ

6లో



# కాంగ్రెస్ హామీలు, కేసీఆర్ తప్పిదాలు

- రేవంత్ రెడ్డికి సవాళ్ల స్వాగతం
- తెలంగాణ నూతన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి
- ఆర్థిక ఇబ్బందులు, అంతర్గత కలహాలు, ప్రజల ఆకాంక్షలు
- ఇవన్నీ దాటుకొని పోవడం కొత్త సీఎంకు పెద్ద టాస్కే

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** 'కేసీఆర్ కొత్త సెక్రటేరియట్‌ను కట్టి రేవంత్ రెడ్డికి గిఫ్ట్‌గా ఇచ్చిండు'.. కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచాక సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న పోస్టు ఇది. అయితే కేసీఆర్ కట్టిన కొత్త సెక్రటేరియట్‌లోని సీఎం బ్లాక్‌లో బుర్ర వేడెక్కించే సమస్యలెన్నో రేవంత్ రెడ్డి రాక కోసం ఎదురు చూస్తున్నాయి. కేసీఆర్‌ను ఓడించి, వెంటిలేటర్ మీదున్న కాంగ్రెస్ పార్టీని విజయ తీరాలకు చేర్చిన బాహుబలి అని రేవంత్ రెడ్డిని అభిమానులు ఆకాశానికెత్తుతున్నారు. అయితే ఇప్పటి వరకూ మంత్రిగా పని చేసిన అనుభవం కూడా రేవంత్.. ప్రభుత్వ భారాన్ని మొత్తం ఒంటి చేత్తో మోయడం అనేది అంత ఆషామాషీ వ్యవహారం కాబోదు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ముందు ఉందేమీ పూల బాట కాదు. ఎన్నో అవరోధాలు దాటుకొని, అవమానాలు దిగమింగుకొని.. అంచెలంచెలుగా ఎదుగుతూ ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్న రేవంత్ రెడ్డికి సమస్యల తోరణం స్వాగతం పలుకుతోంది. ఇంటా బయటా పలు సవాళ్లను ఆయన ఎదుర్కోవాల్సి ఉంది. ముఖ్యంగా ఆర్థిక సమస్యలను అధిగమించడం రేవంత్‌కు కత్తి మీద సాము కానుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం కేసీఆర్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకతతోపాటు హస్తం పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న ఈ ఆరు గ్యారెంటీలను అమలు చేయడం ఆర్థికంగా ఎంతో కష్టంతో కూడుకున్న పని. రైతులు, మహిళలు, యువతను సంతృప్తి పరిచేలా మేనిఫెస్టో అంశాలను ప్రస్తావించారు. మహాలక్ష్మీ పథకంలో భాగంగా ప్రతి మహిళకు నెలకు రూ.2500 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం ఇస్తామని ప్రకటించింది.

### ఆరు గ్యారెంటీలతో ఆర్థిక భారం..

అయితే ఈ ఆరు గ్యారెంటీల అమలుకు పెద్ద మొత్తంలో నిధులు అవసరం. హామీలను అమలు చేస్తూ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోకుండా చూడటం అనేది పెద్ద సవాలే. 2023-24 చివరి నాటికి తెలంగాణ అప్పులు జీఎస్‌డీపీలో 23.8 శాతంగా ఉండనున్నాయి. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలుకు రూ.1.29 లక్షల కోట్లు అవసరం అనేది 2022-23 నాటి అంచనా.

### తగ్గుతున్న ఆదాయం..

బీఆర్ఎస్ ప్రభుత్వం హామీల అమలుకు నగదు సర్దుబాటు చేయడానికి కిందా మీద పడింది. 2023-24లో తెలంగాణ ప్రభుత్వం రూ.38,234 కోట్లు అప్పులు తెచ్చుకునే వీలుండగా.. ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకే రూ.33,378 కోట్ల మేర అప్పులు తెచ్చారు. ఇదొక్కటే కాదు.. గత ఏడాదితో పోలిస్తే.. తెలంగాణ రెవెన్యూ తగ్గుతోంది. 2023-24 బడ్జెట్ ప్రకారం రూ.2.16 లక్షల కోట్ల మేర రెవిన్యూ వస్తుందని అంచనా వేశారు. కానీ ఇప్పటి దాకా వచ్చింది లక్ష కోట్ల లోపే (రూ.99,755 కోట్లు). కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటాలోనూ ఇప్పటికే రాష్ట్రానికి 50 శాతం (రూ.14,528 కోట్లు ) వచ్చేసింది.

### ఇవన్నీ సమస్యలే..

ఇలాంటి పరిస్థితుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేయడం, ఇతర పథకాల అమలు, కాళేశ్వరం అప్పులకు వడ్డీలు, ఆ ప్రాజెక్ట్ నిర్వహణ, ఉద్యోగాల భర్తీ, ఆరోగ్యం, విద్యకు ప్రాధాన్యం ఇవ్వడం ఇవన్నీ కొత్త ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేయనున్నాయి. వీటితోపాటు విద్యుత్ కోతల్లేకుండా చూసుకోవడం, హైదరాబాద్‌లో శాంతి భద్రతల పరిరక్షణ, హైదరాబాద్‌లో ఐటీ పురోగతి మందగించడం కూడా చూడటం ఎంతో ముఖ్యం.

### తొలి వంద రోజులు కీలకం..

ఈ హామీలన్నీ అమలు చేస్తూ అందర్నీ సమన్వయం చేసుకుంటూ జనరంజకంగా పరిపాలించగలిగితేనే మరో నాలుగైదు నెలల్లో రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటగలుగుతుంది.

లేకపోతే బీజేపీ, బీఆర్ఎస్ పై చేయి సాధించే అవకాశం ఉంది. అంటే సీఎంగా తొలి వంద రోజులు రేవంత్ రెడ్డికి ఎంతో ముఖ్యం.

కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు కూడా ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. గృహజ్యోతి కింద గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తామని హస్తం పార్టీ హామీ ఇచ్చింది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామని తెలిపింది. ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, యువ వికాసం లాంటి పథకాలు కూడా కీలకమైనవి.

### షిండేలుంటారు జాగ్రత్త..

అభివృద్ధి విషయంలో కేసీఆర్‌తో, సంక్షేమం విషయంలో జగన్‌తో రేవంత్ రెడ్డికి పోలిక అనివార్యం కానుంది. అభివృద్ధిని, సంక్షేమాన్ని బ్యాలెన్స్ చేస్తూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా రేవంత్ పాలన సాగించాల్సి ఉంటుంది. అదే సమయంలో ప్రభుత్వ ఆదాయ వనరులను పెంచడంపైనా కసరత్తు చేయాలి. వీటిలో ఏ ఒక్కటి తగ్గినా తెలంగాణ ప్రజల్లో, నేతల్లో అసంతృప్తి పెరుగుతుంది. అలాంటప్పుడు ఓ షిండే పుట్టుకొచ్చే ప్రమాదమూ లేకపోలేదు.



## మంథని మండలం కన్నాల గ్రామం లో శ్రీధర్ బాబు గెలవాలని కొబ్బరికాయలు కొట్టిన చిదురాల ఉమా



మంథని( ప్రశ్న న్యూస్) శ్రీధర్ బాబు హయాంలో జేఎన్టీయూ కాలేజీలో పనిచేసిన వారిని 2014 పుట్టమధు గెలిచిన వెంటనే విధుల నుండి తీసివేయడం జరిగిందని అప్పటి నుండి టిఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని మంథని మండలంలోని కన్నాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మొక్కులు మొక్కాడం జరిగిందని శ్రీధర్ బాబు భారీ మెజారిటీతో గెలవాలని ఎన్నికల ముందు మొక్కులు మొక్కడం జరిగిందని, ఈ రోజు 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.మొక్కులు చెల్లించుకున్న చిందురాల ఉమా, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందురాల మంగ - దామోదర్ రెడ్డి మాజీ సర్పంచ్ గ్రామ శాఖా అధ్యక్షుడు పోయిల రాజయ్య, కాంగ్రెస్ అధికార ప్రతినిధి తోకల మల్లేష్, వార్డు సభ్యులు కావటి సందీప్, యూత్ కాంగ్రెస్ నాయకులు తోకల సిద్దు, మనీ, చింటు. తదితరులు పాల్గొన్నారు

## హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) హ్యాట్రిక్ విజయం అసెంబ్లీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి గడ్డపై గులాబీ జెండా ఎగిరింది. ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి అరేకపూడి గాంధీ హ్యాట్రిక్ సాధించారు.ఈ శుభసందర్భంగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, డివిజన్ గౌరవ సీనియర్ నాయకులు, బస్తీ అధ్యక్షులు, బూత్ కమిటీ మెంబర్లు, మహిళా నాయకురాళ్లు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ కు నివాళులు..!!



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) హత్నూరా మండలంలోని ముచ్చర్ల గ్రామంలో బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని ఆ మహనీయుని విగ్రహానికి తెలంగాణ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. డా: అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి స్మరించుకున్నారు.ఈ సందర్భంగా తుర్కల ఖానాపూర్ ఎంపీటీసీ సభ్యులు సామాజిక ఉద్యమ నాయకులు మీనంపల్లి కిషన్ రావు మాట్లాడుతూ ఎలాంటి అభివృద్ధి లేని రోజుల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో చదువులు చదివి అణగారిని కులాల అభివృద్ధికై ఎంతో శ్రమించి సామాజిక పోరాటం చేసి భారతదేశంలోని అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం పొందేలా పోరాటాలు చేశారని డాక్టర్ అంబేద్కర్ను కొనియాడారు. భవిష్యత్తు అంతా యువకులవే కాబట్టి యువకులందరూ అంబేద్కర్ ఆలోచన విధానాలను అధ్యయనం చేసి ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు మీనంపల్లి శ్రీశైలం ,ప్రదాన కార్యదర్శి , తాల్క నగేష్,గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు తాల్క పెంటేష్, సామాజిక కార్యకర్తలు శంకర్, బాలలింగం అరవింద్, సతీష్, తరుణ్, దుర్గాప్రసాద్, బన్నీ, వినయ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చితే నిజమైన నివాళి మాధవరం

### హస్మత్ పేట్ లో డాక్టర్.బీ.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు,బండి రమేష్,ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజవర్గంలోని బోయిన్ పల్లి డివిజన్ లో హస్మత్ పేట చౌరస్తాలో ఉన్న డాక్టర్ బీ.ఆర్.అంబేద్క విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన వేదిక ఆధ్వర్యంలో ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ అస్మత్ పెట్ అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాళ్లు అర్పించారు. బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి కోసం రాజ్యాంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించి వారి హక్కులను కాపాడేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారని గుర్తు చేశారు.దేశానికి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన ఆయన దారిద్రరేఖకు దిగువగా ఉన్న వారికోసం,వివక్షకు గురైన వారికోసం కొన్ని చట్టాలను ప్రత్యేకంగా అమలు చేసిన ఘనత ఆయన దన్నారు. అందరూ అభివృద్ధి చెందాలి,వర్ణ వివక్ష, ఆర్థిక అసమానతలు తొలగిపోయి, సమానంగా అభివృద్ధి చెందాలని ఆశించిన గొప్ప ఆశయం ఉన్న నాయకులు పేదలకు దైవమని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్, బోయిన్ పల్లి డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, బిఆరెఎస్ సీనియర్ నాయకులు కర్రె లావణ్య,కర్రే జంగయ్య, మాజీ కౌన్సిలర్, బిఆరెఎస్ సీనియర్ నాయకులు మక్కల నర్సింగరావు, తెలంగాణ ఉద్యమకారులు, బిఆరెఎస్ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, కూకుట్ పల్లి నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ ఇజాజ్, డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు ఇర్ఫాన్, జనరల్ సెక్రటరీ మేకల హరినాథ్, కూకుట్ పల్లి నియోజకవర్గం కార్మిక విభాగం మాజీ కార్యదర్శి పోచయ్య, మట్టి శ్రీను, నర్సింగ్ రావు, చందు, రాజు యాదవ్,అయిలీ బోయిన్ పల్లి రిటైల్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు మక్కల సత్యనారాయణ,బోయిన్పల్లి మార్కెట్ మాజీ సభ్యులు మర్రి బాల్ రాజ్, బిఆరెఎస్ సీనియర్ నాయకులు కనకరాజు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని కూకట్పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బోయిన్ పల్లి హస్మాత్ పేట్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి



స్థానిక ఎమ్మెల్యే కృష్ణారావు,కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి ఇంచార్జి బండి రమేష్,బీజేపీ జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొని అంబేద్కర్ కి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అట్టడుగు వర్గాల కోసం అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేశారు.ప్రతి గుండెల్లో అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచిపోయారని బండి రమేష్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం శుభ సూచకమని,రాష్ట్రంలో సమూల మార్పులకు కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందని వివరించారు.అంబేద్కర్ చూపిన బాటలో నడిచేందుకు వారి ఆశయాలను కొనసాగించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని బండి రమేష్ స్పష్టం చేశారు. ఇన్నాళ్లు ప్రజలకు అందుబాటులో లేని ప్రగతి భవను సచివాలయాన్ని ప్రజల కోసం తిరిగి అందుబాటులో తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ప్రగతి భవన్ పేరును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవనంగా నామకరణం చేస్తామని సచివాలయంలో ప్రజల కోసం,విలేకరుల కోసం ప్రత్యేకంగా లాంచ్ లను ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తామని వివరించారు.ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు



వెనకాడ బోమన్నారు.ఎన్నికల్లోఓటమిపాలైనప్పటికీ ప్రజా సేవ చేసేందుకు ఎప్పటికీ అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ ఆయన ఆశయాలు నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సత్యం శ్రీరంగం,మహిళానేత పుష్పా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు,టీపీసీసీ సెక్రెటరీ దండుల యాదగిరి,బోయిన్పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ యాదవ్ ,నల్లోల్ల రాజేందర్, ఎస్ ఎన్ యు ఐ వరుణ్ రెడ్డి, షైనీషా ,నాగిరెడ్డి,తూము వేణు,మాజీ కౌన్సిలర్ కే రమేష్,రఘు, నయీమ్, రాజేష్, ప్రవీణ్, కృష్ణ రాజ్ పుత్,యాదగిరి, మల్లికార్జున్ యాదవ్,అప్పారావు, సంతోష్, శ్రీను,తిరుపతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ నివాళ్లు:67వ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం, బోయిన్ పల్లి డివిజన్ లోని అస్మత్ పేట చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బిజెపి,జనసేన బలపరిచిన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జనసేన పార్టీ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చి అందుకు పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ ముందుంటారని వివరించారు.పేదలు బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు.రాజ్యాంగ ఫలాలను ప్రతి ఒక్కరుఅనుభవించినప్పుడు, ప్రతి ఒక్కరికి చేరినప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చిన వారవుతామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో గొట్టిముక్కల వెంకట్, మేడ్చల్ జిల్లా భాజాపా సీనియర్ నాయకులు పప్పు పటేల్, గుండుల్ల జగదీష్, రామ్ జ్ఞానేశ్వర్ న్యాతరి నర్సింగ్ రావు, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హర్షం వ్యక్తం చేస్తూ,శాలవతో సత్కరిస్తూ అభినందనలు తెలియచేసిన మియాపూర్ డివిజన్ కార్పోరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ నా మీద విశ్వాసం ఉంచి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో నన్ను గెలిపించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. శేరిలింగంపల్లి ప్రజానీకానికి ఎల్లవేళల ఋణపడి ఉంటనాని , నన్ను వెన్నంటి నడిపించిన కేసీఆర్ కి, కేటీఆర్ కి, మన బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, కార్పోరేటర్లకు,ప్రజాప్రతినిధుకు, నాయకులకు, ఉద్యమకారులకు, కార్యకర్తలకు అభిమానులకు, కాలనీ అసోసియేషన్ సభ్యులు అందరికీ పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరింత భాధ్యతగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాంచందర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన

## కొల్చారం మండలం ఎమ్మార్పీఎస్సీనియర్ నాయకులు అరికెల ప్రవీణ్ కుమార్ ..!!



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తున్న కొల్చారం మండలం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అరికెల ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్క నడవాలి అంబేద్కర్ అంటారని తనం రూపుమాపడానికి కృషి చేశారని వారు తెలిపారు భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసి మన దేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన మహోన్నత వ్యక్తి మన అంబేద్కర్ రాజ్యాంగ శిల్ప ప్రాముఖ్య భారత న్యాయవాది , ఆర్థిక శాస్త్రవేత్త , రాజకీయ నేత సంఘసంస్కర్త , ఇతను అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని కొల్చారం మండలం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అరికల ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు .

# తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు నా కల

## - బండ్ల గణేష్



హైదరాబాద్( ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో ఊహించని విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అన్నారు. తెలంగాణా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి ఏకపక్ష తీర్పు ఇచ్చారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం దక్కించుకోవడం, ప్రభుత్వాన్ని ఏర్పాటు చే స్తుండటంపై సినీ నిర్మాత బండ్ల గణేష్ స్పందించారు.రేపు తెలంగాణ సీఎం గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎల్బి స్టేడియం గ్రౌండ్లో జరుగు తున్న ఏర్పాట్లను ఆయన నేడు పరిశీలించారు.ఈ సందర్భంగా బండ్ల గణేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తన కల అని పేర్కొన్న ఆయన తాను చెప్పి నట్టుగానే జరుగు తున్నందుకు తనకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు.రేపే రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం అని చెప్పడంతో తాను సంతోషించానని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి పార్టీని ముందుకు నడిపించిన తీరు బాగుందని బండ్ల గణేష్ కితాబిచ్చారు.తాను ముందుగా చెప్పినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా (ప్రశ్న న్యూస్) ఈసీఎల్ ఎక్స్ రోడ్ వద్ద గల భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఆర్థిక వేత్త, న్యాయకోవిదుడు, రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి, అంటరానితనం, వివక్షలపై అలుపెరగని పోరు చేసిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఇవే మా ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి,డివిజన్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, గిరి బాబు , బిఆర్ఎస్ నాయకులు మహేష్ , మనెమ్మ, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, చక్రపాణి గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ పికెట్ లో బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిలో ఎమ్మెల్యే లాస్య

## రసూల్ పురా చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే లాస్య నందిత



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని రెండో వార్డు రసూల్ పురాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే లాస్య నందిత పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే లాస్యనందిత పుష్పాంజలి సమర్పించి, ఘననివాళి అర్పించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే అన్నివర్గాలకు న్యాయం జరుగుతోందని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి బలహీన వర్గాలు పేదలకు అయన చేసిన సేవలను కొనియాడారు, జోహార్ అంబేద్కర్ అంటూ నినాదాలతో ప్రాంగణం హోరెత్తింది.అలాగే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంటోన్మెంట్ నియోజకవర్గం బస్తివాసులు, వివిధ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందిత గెలువడంతో అభినందనలు తెలియజేశారు. పేరు పేరునా ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.తన తండ్రి బాటలోనే నడిచి కంటోన్మెంట్ ని మరింత అభివృద్ధి పదంలో తీసుకువేళ్తానని ప్రజలతో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, బోర్డు మాజీ సభ్యులు నళిని కిరణ్, బిఆరెఎస్ సినియర్ నాయకులు గంగా రాం,గోపి, సీనియర్ నాయకులు టీఎన్ శ్రీనివాస్ తో పాటు ప్రకాశ్, మహేందర్, నాగరాజు, కాంతయ్య,పొన్నాల బాబు, దేవులపల్లి శ్రీనివాస్, కుమార్ ముదిరాజ్, నరేశ్, ధన్ రాజ్, దేవరాజ్,ప్రవీణ్,హోటల్ వాహబ్, గ్యారేజ్ వాహబ్, యాకుబ్, అజ్జు, గణేశ్ ,రాణి గౌడ్, జంగిల్ రాజ్,దయ్యాల యాదగిరి, కిట్టు ,కుమార్ గౌడ్, భిక్షపతి, ఆంజనేయులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతులను అన్ని విధాల ఆదుకుంటాం

**పామర్రు** కృష్ణా జిల్లా పామర్రు లో తుఫాను తో నీట మునిగిన పంట పొలాలను, ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పరిశీలించారు. మంత్రి కారుమూరి మాట్లాడుతూ మిచౌన్ తుఫాన్ తో కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల రైతులకు ఎక్కువ నష్టం జరిగింది. చాలా చోట్ల పనలపై ఉన్న వరి పంట నీళ్లలో తెలియాడుతుంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి అంశంపై మానిటరింగ్ చేస్తున్నారు. నష్టపోయిన రైతులు అన్ని విధాల ఆదుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ జిల్లాలో డ్రయ్యర్ మిల్లులు ఎక్కువగా లేనందున ఇక్కడ ధాన్యాన్ని పల్నాడు, బాపట్ల, ఏలూరు పశ్చిమగోదావరి జిల్లాలకు తరలిస్తున్నాం. ఇన్సూరెన్స్, ఇన్పుట్ సబ్సిడీ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. పౌర సరఫరాల శాఖ తరపున రైతులను ఆదుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అపరాల విత్తనాలు దెబ్బతినచోట్ల .. రైతులకు సబ్సిడీపై అందించేందుకు వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టిందని అన్నారు. మిల్లుల వద్ద లారీల్లో ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన దిగుమతి చేసుకున్నందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అకాల వర్షంలకు నష్టపోయిన రైతులను దోచుకునేందుకు ప్రయత్నించే మిలర్స్ పై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటివరకు 6 లక్షల 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తీసుకున్నాం. 1300 కోట్ల రూపాయలకు గాను.. 1070 కోట్ల రూపాయలు చెల్లింపులు చేశాం. ఆఫ్లైన్లో 1,10,000 టన్నులు ధాన్యం తీసుకున్నాం. కార్డు లేని కౌలు రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని సొసైటీల ద్వారా కొనుగోలు చేస్తాం.. చెల్లింపులు సొసైటీల ద్వారా చేస్తామని అన్నారు. ఇతర జిల్లాలకు తరలించే ధాన్యానికి ట్రాన్స్పోర్ట్ చార్జీలు రైతులపై పడకుండా చూస్తాం. రైతులను అన్ని విధాల ఆదుకుంటామని మంత్రి అన్నారు.

# రాజోలులో రైతుల రాస్తారోకో

**రాజోలు** రాజోలులో రైతులు రోడ్డెక్కారు. 216 జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు వలన పంట నష్టం వాటిల్లిందని రైతుల ఆందోళన వ్యక్తం చేసారు. ప్రభుత్వం ప్రకటించిన ఇన్సూరెన్స్ పాలసీ వెంటనే అమలు చేసి రైతులను ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేసారు. రాజోలు ఎమ్మార్వో హామీ ఇస్తే కానీ ఆందోళన ఆపమని రైతులు అన్నారు.

# మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ అనుచరులను అడ్డుకున్న విద్యార్థులు

**హైదరాబాద్ :** మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆఫీస్ లోని ఫర్నిచర్ ను అక్రమంగా తరలిస్తుండగా ఓయూ విద్యార్థి సంఘం నాయకులు అడ్డుకున్నారు. రవీంద్ర భారతి లోని శ్రీనివాస్ గౌడ్ కార్యాలయం లో ఉన్న ఫర్నిచర్ , కంప్యూటర్స్, పలు ఫైల్స్ ఓ వాహనంలో తరలిస్తుండగా ఓయూ విద్యార్థి నాయకులు పట్టుకున్నారు. ప్రభుత్వ వస్తువులు శ్రీనివాస్ గౌడ్ మనుషులు అక్రమంగా తరలిస్తున్నారంటూ విద్యార్థి సంఘా నేతలు ధర్నాకు దిగారు. సైఫాబాద్ పోలీస్ స్టేషన్లో ఓయూ సంఘాల నాయకులు పిర్యాదు చేసారు.

# పడిపోయిన చికెన్ ధరలు

**హైదరాబాద్** రెండు తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు మరో సారి తగ్గాయి. కార్తీక మాసం కావటంతో చికెన్ కి డిమాండ్ తగ్గటం తో ఒక్కసారిగా ధరలు పడిపోయాయి. మొన్నటి వరకు కిలో స్కిన్ లెస్ చికెన్ ధర 160 -170 రూపాయలు ఉండగా ప్రస్తుతం కిలో స్కిన్ లెస్ చికెన్ ధర 145 రూపాయలకు పడిపోయింది. గత నెలలగా చికెన్ ధర ఇంత కనిష్టానికి చేరటం ఇదే తొలిసారి. కార్తీక మాసం ముగిసే వరకు ఈ ధరలు ఇంక పెరగవని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

# మూడు రాష్ట్రాల్లో కొత్త సీఎంలు

**న్యూఢిల్లీ :** టీవల జరిగిన 5 రాష్ట్రాల ఎన్నికల్లో మూడు చోట్ల ఘన విజయం సాధించింది బీజేపీ. కాంగ్రెస్ ఖాతాలో ఉన్న ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌నీ కైవసం చేసుకుంది. ఈ రెండు రాష్ట్రాలతో పాటు మధ్యప్రదేశ్‌లోనూ మరోసారి అధికారంలోకి వచ్చింది. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. సరిగ్గా వీటి ముందు జరిగిన అసెంబ్లీ ఎన్నికలు కావడం వల్ల బీజేపీ పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టింది. ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనాలనూ తలకిందులు చేసి బీజేపీ భారీ మెజార్టీ సాధించింది. ప్రభుత్వం ఏర్పాటుకి రంగం సిద్ధం చేసుకుంటోంది. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి అభ్యర్థులపైనే మేధోమథనం జరుగుతోంది. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే కీలక అభ్యర్థులతో సమావేశమయ్యారు. దాదాపు నాలుగున్నర గంటల పాటు చర్చించారు. ఈ సమావేశంలో మూడు రాష్ట్రాలకు ముఖ్యమంత్రి రేస్‌లో ఉన్న అభ్యర్థులతో పాటు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొన్నారు. మూడు రాష్ట్రాల పార్టీ ఇన్‌ఛార్జ్‌లతోనూ సమావేశమయ్యారు అమిత్‌షా, జేపీ నడ్డా. అయితే...బీజేపీ జాతీయ నాయకత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ప్రత్యేకంగా పరిశీలకులను నియమించనుంది.

కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ఈ పరిశీలకులు సమావేశాలు నిర్వహించనున్నారు. ఆ తరవాత ముఖ్యమంత్రి అభ్యర్థిపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. మధ్యప్రదేశ్‌కి ఇప్పటి వరకూ శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. అయితే..ఈ సారి ఆయనకు పోటీగా పలువురు కేంద్రమంత్రులు ఈ రేస్‌లో ఉన్నారు. ప్రహ్లాద్ పటేల్, జ్యోతిరాదిత్య సింధియా, నరేంద్ర సింగ్ తోమర్‌తో పాటు కైలాశ్ విజయ్‌వర్గియ కూడా పోటీ పడుతున్నారు. ఇక రాజస్థాన్‌లోనూ ముఖ్యమంత్రి రేస్‌లో చాలా మందే ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో పాటు కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజస్థాన్ బీజేపీ ప్రెసిడెంట్ సీపీ జోషి, దియా కుమారి, మహంత్ బాలాకాంత్ రేసులో ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో మాజీ ముఖ్యమంత్రి రమణ్ సింగ్ ముఖ్యమంత్రి రేసులో ప్రధానంగా కనిపిస్తున్నారు. ఛత్తీస్‌గఢ్ బీజేపీ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ సావో, ప్రతిపక్ష నేత ధరమలాల్ కౌశిక్, మాజీ ఎయా అధికారి ఓపీ చౌదరి కూడా ముఖ్యమంత్రి పదవి కోసం పోటీ పడుతున్నారు. అయితే..హైకమాండ్ మాత్రం ఇంకా ఎవరినీ ఫైనల్ చేయలేదు. మరికొద్ది రోజుల్లో ఈ విషయంలో స్పష్టత వచ్చే అవకాశముంది

# అసెంబ్లీలోకి 10 మంది మహిళల ఎంట్రీ

**హైదరాబాద్ :** 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి ఎన్నికల్లో ఆసక్తికరమైన పరిణామాలు చోటుచుకున్నాయి. ఈ యేడాది ఏకంగా 15 మంది డాక్టర్లు ఎమ్మెల్యేలుగా గెలిచి అసెంబ్లీలోకి అడుగుపెట్టబోతుండటం విశేషం. కాగా 119 నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీల నుంచి మొత్తం 33 మహిళలు పోటీ చేశారు. అయితే మొత్తం 10 మంది మహిళలు గెలుపొందగా వీరిలో తొలిసారిగా ఎన్నికైన వారే అధికంగా ఉన్నారు 1. దనసరి అనసూయ (సీతక్క): ములుగులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన సీతక్క విజయం సాధించారు. ఆమె తన సమీప డిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి పై సుమారు 28 వేల ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. 2. డాక్టర్ కొండా సురేఖ: కాంగ్రెస్ అభ్యర్థిగా వరంగల్ తూర్పు నుంచి పోటీచేసిన ఆమె.. బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ పై విజయం సాధించారు. 3. మామిడాల మామిడాల యశస్వినీరెడ్డి: జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా 26 ఏళ్ల మామిడాల యశస్వినిరెడ్డి అనూహ్యంగా బరిలో నిలిచి గెలుపొందారు. సమీప బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావును ఆమె ఓడించారు. 4. ఎన్ పద్మావతి రెడ్డి : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నలమాద పద్మావతి రెడ్డి కోదాడ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్‌పై ఘన విజయం సాధించారు. 5. సునీతా లక్ష్మారెడ్డి: మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిని సునీతా లక్ష్మారెడ్డి జయకేతనం ఎగురవేశారు. 9వేల 167 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డిపై సునీత ఘన విజయం సాధించారు.6. సబితా ఇంద్రారెడ్డి: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం నుంచి ప్రస్తుత విద్యాశాఖ మంత్రి రీజర్ ఎస్ అభ్యర్థిని సబితా ఇంద్రారెడ్డి గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి వీజేపీ అభ్యర్థి శ్రీరాములు యాదవ్ పై ఆమె విజయం సాధించారు.7. లాస్య నందిత: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ గెలుపొందారు. కాంగ్రెస్ తరపున పోటీ చేసిన గద్దర్ కూతురు వెన్నెల ఓటమి పాలయ్యారు.

8. కోవ లక్ష్మి: ఆసిఫాబాద్ లో బీఆర్ఎఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి అరా శ్యామ్ బీజేపీ అభ్యర్థి అజ్మీరా అత్యారామ్ నాయక్ పై గెలుపొందారు. 9. మట్టా రాగమయి: సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్యపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి జయకేతనం ఎగురవేశారు. 10. చిట్టి పర్ణిక: నారాయణపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి చిట్టిల వర్ణికా రెడ్డి గెలుపొందారు. బీఆర్ ఎస్ అభ్యర్థి ఎస్. రాజేందర్ రెడ్డిపై 7వేల 950 ఓట్ల ఆధిక్యతో ఆమె విజయం సాధించారు.

## ముగ్గురు ఎంపీల రాజీనామాతో

# పార్లమెంట్ ప్రాతినిధ్యం జీరో

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కానీ.. ముగ్గురు ఎంపీలను కోల్పోతోంది. ఎంపీ పదవికి రాజీనామా చేసే యోచనలో ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో ఆయన రాజీనామా చేయనున్నారు. నిబంధనలకు అనుగుణంగా ఎమ్మెల్యేగా పదవీ ప్రమాణం చేసే ముందు లోకసభ సభ్యత్వానికి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాజీనామా సమర్పించాల్సి ఉంది. తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలకు మరో ఏడు నెలల సమయం ఉంది. అయితే గత ఎన్నికల్లో పార్లమెంటు సభ్యులుగా గెలిచిన వారిని మాత్రం తొలి జాబితాతోనే సీటు దక్కింది. ఇది తొలి నుంచి ఊహిస్తున్నదే. ముగ్గురూ సీనియర్ నేతలు కావడం, పట్టున్న లీడర్లే కావడంతో తొలి నం?చి ఈ అంచనాలు వినపడుతున్నాయి. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యుడిగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఆయనే. కొడంగల్ నుంచి భారీ మెజార్టీతో విజయం సాధించారు. 2018 ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓటమి పాలు కావడంతో ఆ తర్వాత జరిగిన పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో మల్కాజ్ గిరి నుంచి విజయం సాధించారు. మరోసారి కొడంగల్ నుంచి పోటీ చేసి రేవంత్ రెడ్డి విజయం సాధించారు. ఇప్పుడు ఎమ్మెల్యేగా ప్రమాణం చేసే ముందు రాజీనామా చేయనున్నారు. మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా అంతే. ఆయన నల్లగొండ పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2018 ఎన్నికల్లో హుజూర్ నగర్ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించినప్పటికీ కాంగ్రెస్ హైకమాండ్ సూచన మేరకు ఆయన శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. కానీ మరోసారి ఆయన అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచి ఘన విజయం సధించారు కాంగ్రెస్ కు పీసీసీ చీఫ్ గా పనిచేసిన ఆయన రెండుసార్లు అధికారంలోకి మాత్రం తేలేకపోయారు. ఇప్పుడు ఎమ్మెల్యేగానే కొనసాగనున్నారు. అందుకే ఎంపీ పదవికి రాజీనామా చేయనున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన కూడా సీనియర్ నేత. కోమటిరెడ్డి గత ఎన్నికల్లో నల్లగొండ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. దీంతో భువనగిరి పార్లమెంటుకు పోటీ చేసి విజయం సాధించారు. ఈసారి నల్లగొండ నుంచి భారీ మెజార్టీతో గెలుపొందారు. ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు కాంగ్రెస్ కు ఉంటే.. వారు ముగ్గురూ గెలిచారు. ఎమ్మెల్యేగా ప్రమాణం చేయక ముందే వారు రాజీనమా చేయాల్సి ఉంది. బీఆర్ఎస్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కూడా ఎమ్మెల్యేగా గెలుపొందారు . ఆయన కూడా రాజీనామా చేయనున్నారు. బీజేపీ తరపున ఉన్న నలుగురు ఎంపీల్లో ముగ్గురు పోటీ చేశారు . కానీ ముగ్గురూ ఓడిపోయారు.

# జడ్పీటీసీ టూ సీఎం...

**మహబూబ్ నగర్ :** తెలంగాణ ఎన్నికల్లో పదేళ్ల పాటు అప్రతీహతంగా అధికారం చెలాయించిన బీఆర్ఎస్ పార్టీని ఓడించి.. కాంగ్రెస్ పార్టీకి అనూహ్య విజయాన్ని కట్టబెట్టారు రాష్ట్ర ప్రజలు. అసలు కాంగ్రెస్ పార్టీనే లేదన్న పరిస్థితి నుంచి.. నేడు రాష్ట్రంలో అధికారం చేపట్టే స్థాయికి చేరుకుంది. ఈ స్థాయికి చేరడానికి ప్రధాన కారణం టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కృషి 200 శాతం ఉందని చెప్పుకోవచ్చు. పూర్తిగా చతికిల పడిపోయి పార్టీకి ఊపిరూది.. అధికార పగ్గాలు చేపట్టేవరకు పార్టీకి లాక్కొచ్చింది ఆయన పోరాట పటిమ. తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ఆయన చేసిన కృషిని గుర్తించిన కాంగ్రెస్ అధిష్టాం.. చర్చోపచర్చల అనంతరం రేవంత్‌నే ముఖ్యమంత్రిగా ఖరారు చేసింది. అయితే, రేవంత్ రెడ్డి నేడు ఈ స్థాయికి చేరుకోవడానికి ఎంతో శ్రమించాల్సి వచ్చింది. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా వెన్ను చూపకుండా.. వెనడకుడు వేయకుండా.. అన్ని సమస్యలనూ ఎదుర్కొని ఎదురొడ్డి నిలబడ్డారు రేవంత్ రెడ్డి. విద్యార్థి దశ నుంచే రేవంత్ రెడ్డి రాజకీయాలపై ఎంతో ఆసక్తి కనబరిచేశారు. గ్రాడ్యుయేషన్ స్థాయిలో ఏబీవీపీ నాయకుడిగా పని చేసిన రేవంత్ రెడ్డి.. ఆ తరువాత అంచెలంచెలుగా ఎదిగారు. నేడు టీపీసీసీ చీఫ్ స్థానంలో కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో అధికారంలోకి తీసుకువచ్చి.. సీఎం రేసులో ముందున్నారు. దీనికంటే ముందుగా రేవంత్ రెడ్డి.. తన రాజకీయ ప్రస్థానాన్ని టీఆర్ఎస్ కార్యకర్తగా ప్రారంభించారు. 2004లో టీఆర్ఎస్ నుంచి కల్వకుర్తి ఎమ్మెల్యే టికెట్ ఆశించారు రేవంత్. కేసీఆర్ కూడా రేవంత్‌కు ఆ టికెట్ ఇప్పించేందుకు ప్రయత్నించారు. అయితే, నాడు కాంగ్రెస్‌తో పొత్తుల్లో భాగంగా రేవంత్ రెడ్డికి ఆ సీటు దక్కలేదు. ఆ తరువాత 2006లో మిడ్జిల్ జెడ్పీటీసీ ఎన్నికల్లో కేసీఆర్ టికెట్ ఇస్తారని భావించినా మళ్లీ నిరాశే ఎదురైంది. దీంతో బీఆర్ఎస్ ను వీడారు. ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలిచారు. ఆ తవారుత 2008లో జరిగిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు రేవంత్.రెండుసార్లు ఇండిపెండెంట్‌గా గెలుపొందడంతో రేవంత్ రెడ్డి పేరు హాట్ టాపిక్ అయ్యింది. ఆ తరువాత రేవంత్ రెడ్డిని పిలిపించుకుని చంద్రబాబు టీడీపీలోకి ఆహ్వానించారు. దాంతో ఆయన టీడీపీలో చేరారు. అప్పటి నుంచి పొలిటికల్‌గా చాలా యాక్టీవ్ అయ్యారు రేవంత్ రెడ్డి. ఆ తరువాత 2009 అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ టికెట్ కేటాయించారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీ చేసిన రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడైన రావులపల్లి గుర్నాథరెడ్డిపై ఘన విజయం సాధించారు.తొలిసారి అసెంబ్లీలో అడుగపెట్టిన రేవంత్ రెడ్డి.. టీడీపీ తరపున తన వాయిస్‌ను బలంగా వినిపించేవారు. ఆ తరువాత ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత 2014లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు రేవంత్ రెడ్డి. 2014-17 మధ్య కాలంలో టీడీఎల్పీ ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు. అయితే, ఓటుకు కేసు పరిణామాల అనంతరం ఆయన తీవ్ర ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. కొంతకాలం సైలెంట్ అయ్యారు. ఆ తరువాత కొన్నిరోజుల తరువాత అంటే 2017 అక్టోబర్‌లో టీడీపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆయనకున్న క్రేజ్‌తో కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి కీలక పదవి ఇచ్చింది. 2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించింది. అయితే, 2018 డిసెంబర్‌లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి పోటీ చేసి రేవంత్ రెడ్డి ఓడిపోయారు. దీంతో ఆయన 2019 మే నెలలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. గెలిచారు.26 జూన్ 2021లో రేవంత్ రెడ్డిని జాతీయ కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించింది కాంగ్రెస్ అధిష్టానం. నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. సీనియర్లతో విభేదాలు.. ఉప ఎన్నికల్లో వరుస ఓటములు.. నేతల తిట్లు.. అన్నింటినీ ఎదుర్కొన్నారు. అయినప్పటికీ.. అవేవీ పట్టించుకోకుండా.. అకుంఠిత దీక్షతో అధికారమే లక్ష్యంగా ముందుకు సాగారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు అనుబంధంగా రాష్ట్ర ప్రజలకు చేరువయ్యేందుకు బస్సు యాత్ర చేపట్టారు రేవంత్. అలా నిత్యం ప్రజలకు టచ్‌లో ఉంటూ.. పార్టీని బలోపేతం చేశారు. నేతల మధ్య సమయన్వయానికి కృషి చేశారు. అదే సమయంలో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో.. తెలంగాణలో దాని ప్రభావం చూపింది. కర్ణాటక విజయంతో కాంగ్రెస్ పుంజుకుంది. మొత్తంగా నేటి ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

# ఇప్పుడు ఏం చేద్దాం...

## - గులాబీకి చేరిన నేతల్లో అంతర్మథనం

**హైదరాబాద్ :** తెలంగాణ ఎన్నికల ఫలితం పలువురు నేతలను సందిగ్ధంలో పడేసింది. వివిధ కారణాలతో పార్టీలను వీడి ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ లో చేరిన వారి అంచనాలను ఎన్నికల ఫలితాలు తలకిందులు చేశాయి. తదుపరి కార్యాచరణ, రాజకీయ ప్రణాళికలపై వారంతా ఇప్పుడు సమాలోచనలు చేస్తున్నారు. ఐదేళ్లు వేచిచూడడమా, లేదంటే తిరిగి వెళ్లడమా అన్నది తేల్చుకోలేకపోతున్నారు,ఎన్నికలకు కొన్నిరోజుల ముందు కాంగ్రెస్ నుంచి పెద్దసంఖ్యలో ముఖ్య నాయకులు బీఆర్ఎస్ కండువా వేసుకున్నారు. జూబ్లీహిల్స్ టికెట్ దక్కకపోవడంతో విష్ణువర్ధన్ రెడ్డి హస్తం పార్టీ ని వీడారు. నాగర్ కర్నూల్ నుంచి నాగం జనార్ధన రెడ్డి కారెక్కారు. సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన మట్టా దయానంద్, కోడూరి సుధాకర్ కూడా పార్టీని వీడారు. జడ్చర్ల నుంచి ఎర్ర శేఖర్, భువనగిరి నేత జిట్టా బాలకృష్ణారెడ్డి హస్తం గూటిని వీడి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. నల్గొండ నుంచి ముఖ్య నేత చెరుకు సుధాకర్ కూడా ఎన్నికలకు ముందే కాంగ్రెస్‌కు బైబై చెప్పారు. మల్కాజిగిరి నుంచి నందికంటి శ్రీధర్ ది కూడా అదే పరిస్థితి. వారితోపాటు పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి జనగామకు చెందిన పొన్నాల లక్ష్మయ్య, మునుగోడు నుంచి పాల్వాయి స్రవంతి, మిర్యాలగూడ నేత అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, దేవరకొండ నాయకుడు బిల్యానాయక్ వంటి ప్రముఖులు కూడా ఎన్నికలకు కొన్నిరోజుల ముందే కాంగ్రెస్‌ను వీడి అప్పటి అధికార పార్టీని ఆశ్రయించారు.బీజేపీ నుంచి కూడా చాలా మంది నాయకులు ఎన్నికల వేళ అనేక అంచనాలతో అధికార పార్టీని ఆశ్రయించారు. మానకొండూరుకు చెందిన కళాకారుడు, గాయకుడు దరువు ఎల్లన్న, హుజూర్ నగర్ కు చెందిన గట్టు శ్రీకాంత్ రెడ్డి, సిరిసిల్లకు చెందిన ముఖ్య నేత తుల ఉమ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం టిక్కెట్ ఆశించి భంగపడిన రాకేశ్ రెడ్డి, వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన అచ్చ విద్యాసాగర్ తదితరులది కూడా ఇప్పుడిదే పరిస్థితి.వైఎస్సార్టీపీ నాయకుడు గట్టు రామచందర్ రావుతో పాటు, ఆ పార్టీ నేత, కళాకారుడు, గాయకుడు ఏపూరి సోమన్న కూడా గులాబీ గూటికి చేరారు.భవిష్యత్ కార్యాచరణపై వారంతా ఇప్పుడు తర్జనభర్జనలు పడుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ నుంచి వచ్చినవారు మరీ ఇరకాటంలో పడ్డారు. పార్టీలోనే కొనసాగుతూ అధికార పార్టీ విధానాలపై పోరాడతారా లేదంటే తిరిగి హస్తాన్నే ఆశ్రయిస్తారా అన్నది వేచిచూడాలి. ఒకవేళ తిరిగి సొంతగూటికే చేరినా మునుపటి ప్రాధాన్యం లభిస్తుందా అన్నది సందేహమే. నామినేటెడ్ పోస్టుల్లో, ఎమెల్సీ సీట్లో ఆశించి తిరిగివెళ్లినా ఇప్పటికే పార్టీలో ఉన్న నేతలకే అవి రిజర్వ్ అయిపోయుంటే పరిస్థితి ఏంటన్నది కూడా ఆలోచిస్తున్నారు. కార్పొరేషన్ చైర్మన్, సభ్యుల పదవుల్లో నియామకాల వరకూ వేచిచూడాలని కూడా కొందరు భావిస్తున్నారు. అయితే, తాము పార్టీపై కోపంతో బయటకు రాలేదని, చిన్నచిన్న అసంతృప్తులు, మనస్పర్ధల కారణంగా పార్టీ వీడామని వారు చెప్తున్నారు. వారి భవిష్యత్ కార్యాచరణ ఏమిటన్నది మరికొన్ని రోజులో తేలనుంది.

# పోలీసుశాఖలో హోంగార్డుల విధులు, సేవలు ప్రశంసనీయం



**కర్నూలు** పోలీసుల సంక్షేమమే ముఖ్యము అని అందరూ బాగా పని చేసి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ అన్నారు.కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని మిని కాన్ఫరెన్స్ హాల్ లో 61 వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ జి. కృష్ణకాంత్ ఐపియస్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులతో సమానంగా హోంగార్డులు శాంతిభద్రతల పరిరక్షణలో విధులు, సేవలు అందిస్తుండటం అభినందనీయమన్నారు. అందరిసహాయ సహాకారాలతో ఒక టీమ్ వర్క్ గా పని చేస్తనే మంచి పేరు వస్తుందన్నారు. దేవరగట్టు బన్ని ఉత్సవం, పండగలు, ఆదోని, కర్నూలు వినాయచవితిలలో మంచిగా విధులు నిర్వహించారన్నారు.వచ్చే ఎన్నికల విధులలో అందరూ బాగా పని చేయాలన్నారు. జిల్లా ఎస్పీ గా నా పరిధిలో సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తానన్నారు. సమస్యలుంటే జిల్లా ఎస్పీ వాట్సప్ నెంబర్ కు పంపించాలన్నారు.అవినీతి, అక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. పారదర్శకంగా, నిజాయితీగా పని చేయాలన్నారు. క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు ప్రతిష్టను పెంచేలా విధులు నిర్వర్తించాలన్నారు. హోంగార్డ్ కమాండెంట్సుదరన్ రీజియన్ యం.మహేష్ కుమార్ మాట్లాడుతూ 1963 సంవత్సరంలో ఆవిర్భవించిన హోంగార్డు వ్యవస్థ పోలీసుశాఖలో కీలకంగా మారిందన్నారు. ఇతర డిపార్ట్ మెంట్ లలో కూడా హోంగార్డులుమంచి విధులు నిర్వహిస్తున్నారన్నారు.

## ఆరు గ్యారెంటీల రేవంత్‌రెడ్డి అమలుపై తొలి సంతకం



**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి గురువారం మధ్యాహ్నం 1:4 గంటలకు ఎల్బీ స్టేడియంలో ప్రమాణం చేస్తారు. ఈ కార్యక్రమం అయిన వెంటనే ప్రమాణ స్వీకార సభలో ముందుగా 6 గ్యారెంటీల అమలుపై తొలి సంతకంచేయనున్నారు. ఈ 6 గ్యారెంటీలు ఎప్పటి నుంచి అమలు కానున్నాయో సభా వేదికపై ఆయన ప్రకటించనున్నారు. కాగా ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బిజీ బిజీగా గడుపుతున్నారు. తన ప్రమాణస్వీకారకార్యక్రమానికి పలువురు ముఖ్య నేతలను ఆహ్వానిస్తున్నారు. అక్కడ పనులు పూర్తి చేసుకుని ఇవాళ సాయంత్రం హైదరాబాద్‌కు వస్తారు.గురువారం మధ్యాహ్నం 1:4 గంటలకు ఎల్బీ స్టేడియంలో సీఎంరేవంత్ రెడ్డి ప్రమాణం చేస్తారు. ఆ కార్యక్రమానికి హాజరుకావాలని ఏఐసీసీ నేతలకు, ఇతర రాష్ట్రాల నేతలకు రేవంత్ రెడ్డి ఆహ్వానం పలికారు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, సోనియా, రాహుల్,ప్రియాంక, ఏఐసీసీ నేతలను ఆహ్వానించారు. అలాగే కర్ణాటక సీఎం సిద్దిరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఆ రాష్ట్ర మంత్రులను కూడా ఆహ్వానించారు. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్, ఛత్తీస్‌గఢ్మాజీ సీఎం భూపేష్ బఘెల్, మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చౌహాన్, గతంలో ఇంచార్జిలుగా పనిచేసిన దిగ్విజయ్ సింగ్, వీరప్పమొయిలీ, కుంతియా, వాయిలార్ రవి, మాణిక్యం ఠాగూర్, మరికొందరుముఖ్యులను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన చిదంబరం, మీరాకుమారి, సుశీల్ కుమార్ షిండే, కురియన్, మరికొందరు నేతలను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.తెలంగాణ అమరుల కుటుంబాలను కూడా పిలిచారు.

కోదండరామ్, గాదె ఇన్నయ్య, హరగోపాల్, కంచ ఐలయ్యలతోపాటు మరికొందరు ఉద్యమ కారులు, రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల అధినేతలనుఆహ్వానించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు కూడా ఆహ్వానం పంపనున్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్, ఏపీ సీఎం జగన్ తోపాటు మాజీ సీఎం చంద్రబాబు, సినీ నటులను పిలిచారు. హైకోర్టు చీఫ్ జస్టిస్‌తో పాటువివిధ కుల సంఘాల నేతలు, మేధావులను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో సామాజికంగా ఎదగాలి



**జగిత్యాల** బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో సామాజికంగా ఎదగాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అన్నారు. బుధవారం ఐడీవోసీ లో బి.ఆర్. అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనమైన నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ ఎదగాలని, ఆయన రచించిన రాజ్యాంగాన్ని తెలుసుకోవాలని అన్నారు. ప్రతీ ఒక్కరు ఓటు వేసే విధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరచామని తెలిపారు. జిల్లాలో 18 ఏళ్లు నిండిన యువతీ యువకులను ఓటర్లు గా నమోదు చేసి ఉత్సాహంగా ఓటు వేశారని, పరిశీలకులు కూడా అభినందించారని తెలిపారు. ప్రజా స్వామ్యం లో ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం జరగాలని అన్నారు. సమాజంలో మెజారిటీ చెప్పిందే న్యాయమని అన్నారు. మహిళలు ఎక్కువ ప్రతీది గమనిస్తారు అని, గృహంలో కావలసినవి సమకూరుస్తారని, సూక్ష్మంగా ఆలోచన చేస్తారని అన్నారు. వ్యవస్థకు, వ్యక్తి స్వేచ్ఛ కోసం రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు.

రిజర్వేషన్ లు కల్పించిన వ్యక్తి అని అన్నారు.అంతకుముందు హాజరైన వారందరూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మి నారాయణ, డిఆర్డీవో నరేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని ఘనమైన శ్రద్ధాంజలి ఘటించారు.

## జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాకు అభినందనలు



**జగిత్యాల** శాసన సభ ఎన్నికలను సమర్ధవంతంగా, అధికారులకు,సిబ్బందికి సమయానుకూలంగా మార్గనిర్దేశనం చేస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్ బి.ఎస్.లత లకు జిల్లా అధికారులు పూల మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**- కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**



**కోరుట్ల :** మనమందరము సమానమేనని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను మనమందరం కొనసాగించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బుధవారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..ఆనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహానుభావులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే నేడు ప్రతి ఒక్కరం ఓటు హక్కును కలిగి ఉన్నామని తెలిపారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటుతో ప్రజాప్రతినిధిని ఎన్నుకోవడం జరుగుతుందని ఏ దేశంలో కూడా ఈ విధానం లేదన్నారు. పేదవారైనా పెద్దవారైనా తమ ఓట్లను వేసి సరియైన వ్యక్తిని ఎన్నుకోనే విధంగా రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ ద్వారానే తాను ఎమ్మెల్యేను అయ్యనానని అన్నారు. మనకు కులాలు లేవని అందరము సమానమైన అని అందరం కలిసికట్టుగా కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుదామని పిలుపు నిచ్చారు.తాను ఒక్కడినే ఎమ్మెల్యేను కాదని నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యేలను ఆయన అభిప్రాయాన్ని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం తాను కృషి చేస్తానని , యువత ఉపాధి కోసం, విద్యార్థుల విద్య కోసం, సామాన్యుల అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతానని హామీ ఇచ్చారు .కొందరు కులాలు మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.ఆనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ని ఘనంగా సన్మానించారు. ఈ వర్ధంతి వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్,వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్,కౌన్సిలర్లు మోర్తాడు లక్ష్మీనారాయణ,బలిజ పద్మ -రాజారెడ్డి, బద్ది సుజాత మురళి, గంధం గంగాధర్, పేర్ల సత్యం, గుండోజి శ్రీనివాస్, జిందం లక్ష్మీనారాయణ, అన్వర్, సజ్జు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు ఉయ్యాల నరసయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఆడెపు మధు,బాబా,రహీం,రౌవుఫ్ఇమ్రాన్, టీవీ శేఖర్, మురళి,అంబేద్కర్ మాల, మాదిగ యువజన సంఘాల అధ్యక్షులు కంబ ఆనంద్, బలంతుల సురేష్, మున్సిపల్ అధికారులు, బి ఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు , వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**పత్తికొండ** రాష్ట్రంలోని మహిళలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, మహిళలకు పెన్షన్లను పంచాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు ఓ.సరోజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం పత్తికొండ పట్టణంలోని 5 వ సచివాలయం దగ్గర ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మహిళా సమైక్య నాయకురాలు సరోజ. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని వైయస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు పెన్షన్ 3000 రూపాయలు చేస్తానని హామీ ఇచ్చినప్పటికీ పూర్తి కాలం ముగుస్తున్న 3000 రూపాయలు పెన్షన్ విధానం అమలు చేయలేదని ఆమె విమర్శించారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళల పెన్షన్ను 6000 రూపాయలకు పెంచాలని అదేవిధంగా వికలాంగులకు ఏడువేల రూపాయలకు పెంచాలని, అదేవిధంగా ఒకే కుటుంబంలో వృద్ధులైన భార్యాభర్తలకు పెన్షన్ అందజేయాలని, మహిళలకు ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేసి వాటి ద్వారా పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, నిరుపేద మహిళలకు చేయూతనిచ్చే విధంగా రుణాలనందించి మహిళల ఆర్థికంగా ఎదిగేలా చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో పార్టీల మేనిఫెస్టోలో ఏడు వేలకు పెంచే విధంగా,50 సంవత్సరాలు నిండిన వారందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని, వీరి ఆరోగ్య పరీక్షల కొరకు ప్రత్యేకమైన గుర్తింపు కార్డులను ప్రభుత్వం ఇవ్వాలని ఆమె అన్నారు. పెన్షన్లు పొందుతున్న మహిళలకు అందరికీ ఆర్టీసీ, రైళ్లలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించా లన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సంక్షేమం కోసం కృషి చేయడం లేదన్నారు. మహిళలు ఎక్కడికి వెళ్లినా దోపిడీ,అత్యాచారం, ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు, నిర్వీర్యం చేస్తున్నాయని వారు విమర్శించారు. మహిళా సమస్యల కోసం,ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నిరంతరం పోరాడుతుందని అన్నారు. వినతి పత్రాన్ని సచివాలయం కార్యదర్శికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగవేణి లక్ష్మీదేవి, లక్ష్మి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ఎంపి, ఎమ్మెల్యేలపై కేసు కొట్టివేత

**విజయవాడ** ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యేలుశ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, బియ్యపు మధుసూధన్ రెడ్డి, వైసిపి నాయకులు విరూపాక్షి జయచంద్ర రెడ్డి పై నమోదైన కేసు ను ప్రజా ప్రతినిధల ప్రత్యేక కోర్టు కొట్టివేసింది. 2015 లో వారందరిపై విమానాశ్రయ అధికారులు పై దాడి చేశారని అక్రమ కేసు నమోదు అయింది. కేసును విచారించిన విజయవాడ లోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు కేసును కొట్టేవేసిందని లాయర్లు మధుకర్ బాబు, సురేష్, కోటిరెడ్డి మీడియాతో వెల్లడించారు.

## శ్రీకాకుళం జిల్లాలో కారు ప్రమాదం' ఒకరు మృతి

**శ్రీకాకుళం** శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం బారువ పెట్రోల్ బంక్ కు కూత వేటు దూరంలో బుధవారం మధ్యాహ్నం ఓ కారు అదుపుతప్పి పంట కాలువలోకి దూసుకు పోయింది. ఈ ప్రమాదంలో సోంపేట మండలం గొల్లవూరు గ్రామానికి చెందిన మృత్యుంజయ (38) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా.. మందస మండలం సిద్దిగాం గ్రామానికి చెందిన ఫోటో గ్రాఫర్ సాయికుమార్ తీవ్ర గాయాలు పాల య్యాడు. కారు ముందు సీట్లో కూర్చున్న సురేంద్ర, చక్రి ఇద్దరు యువకులు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు వాహనంలో బారువ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై బారువా ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తుఫాన్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే అనిల్ పర్యటన

**నెల్లూరు** గతంలో ఎన్నడూ లేనంతగా నెల్లూరు నగరం తుపాను ప్రభావానికి గురైంది. నగరంలోని ప్రధాన రోడ్లన్నీ నీట మునిగాయి. నగరం పరిధిలోకి వచ్చే కొన్ని లోతట్టు ప్రాంతాలు కూడా జలమయం అయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.ప్రజలంతా తమ బాధలు చెప్పుకోవడంతో వారిని ఓదార్చారు అనిల్. మోకాళ్ల లోతు నీళ్లలో తానే స్వయంగా నడిచి నగరంలో పర్యటించారు.భాదితులకు ప్రభుత్వ పరిహారం అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని అదికారులు ఆదుకోవాలని సూచించారు.

## స్థంభించిన రాకపోకలు.. ప్రయాణికులకు ఇక్కట్లు

**చిత్తూరు** ఉమ్మడి చిత్తూరులో తుఫాన్ ప్రభావం అధికంగా కనిపిస్తోంది.లోతత్తు ప్రాంతాలన్నీ జలయం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.మరోవైపు వాగులు వంకలు పొంగి ప్రవహించడంతో రాకపోకలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి.

దీంతో ప్రయాణికుల ఇక్కట్లు తప్పడంలేదు.సత్యవేడు వరదయ్య పాలెం మండలం గోవర్ధనపురం బ్రిడ్జి వద్ద వర్షపునీరు బ్రిడ్జి పై భాగం దాకా రావడంతో రాకపోకలు అంతరాయం కలిగింది. లారీతో దాటే ప్రయత్నం చేయగా లారీ మధ్యలో ఇరుక్కుపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు జేసీబీ సాయంతో వెలికితీశారు.

## ఓట్ల జాబితాపై ప్రజలు అప్రమత్తంగా వుండాలి

**విశాఖపట్నం** అధికార పార్టీ దొంగ ఓట్ల చేర్పించేందుకు పన్నాగం పన్నుతోందని తెలుగుదేశం నేతలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.......మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అన్నారు. ఓటర్ల సవరణకు సంబంధించి మరో రెండు మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున ...అంతా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.గతంలో ఓటరు జాబితాలోని ఆవకతవకలపై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఎన్నికల కమిషన్ స్పందించి చర్యలు తీసుకుందని చెప్పారు. నియోజకవర్గంలోని 12 వేల ఓట్లు తొలగించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షలు దొంగ ఓట్లు ఉన్నాయని, పాయకరావుపేట నియోజకవర్గంలోని ఎమ్మెల్యే స్వగ్రామం బాపిరాజు కొత్తపల్లి గ్రామంలోని 12 మంది ఓటర్లను నర్సీపట్నం ఓటరు జాబితాలో చేర్పించారని ఆరోపించారు. ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలు తెలపడానికి ఈ నెల తొమ్మిదో తేదీ వరకు గడువు ఉన్నందున, ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని చనిపోయిన ఓటర్లు, వలస వెళ్లిన ఓటర్లు, డబుల్ ఎంట్రీలు ఉంటే తక్షణమే తొలగించే విధంగా అభ్యంతరాలు తెలియజేయాలని కోరారు. దొంగ ఓట్లపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## పూర్తి స్థాయిలో స్వర్ణముఖీ నది

**శ్రీకాళహస్తి** తుపాను ప్రభావంతో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని స్వర్ణముఖి నదికి పెద్ద ఎత్తున వరద నీరు చేరింది. పూర్తిస్థాయిలో నది ప్రవహిస్తుండడంతో ఆయల పరిసర ప్రాంతం సరికొత్త అందాలను సంతరించుకుంది. వర్షాకాలంలో మాత్రమే స్వర్ణముఖి ప్రవహిస్తుండడంతో.. భక్తులతోపాటు స్థానికులు పెద్ద ఎత్తున వంతెన వద్దకు చేరుకొని నది అందాలను తిలకిస్తున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు

## కుంగిన భూమి.. అందోళనలో స్థానికులు

**తిరుపతి** తుఫాన్ ప్రభావం రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో భయానక వాతావరణాన్ని సృష్టించింది. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు వాగులే కాదు భూములు కూడా ప్రభానికి గురవుతున్నాయి. దీంతో కుంగిపోయి స్థానికులను కలవరపాటుకు గురి చేస్తున్నాయి.తిరుపతి శ్రీకృష్ణ నగర్ లో కుంగిన భూమి ఆందోళనకు గురి చేసింది.తిరుపతిలో నగరంపై తుఫాన్ తీవ్ర ప్రభావాన్ని చూపింది.ఎన్నడూ లేని విదంగా భారీగా వర్షాలు కురిశాయి.దీంతో ఉధృతంగా ప్రవహించిన వాగులు భూగర్భంలో తీవ్ర ప్రభావాన్ని చూపించాయి.దీంతో శ్రీకృష్టానగర్ లో భూమి కుంగిపోయింది.దీనిపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు.అయితే గతంలో కూడా ఇదే ఏరియాలో ట్యాంకి వరలు అమాంతంగా పైకి రావడం కూడా జరిగింది. మరోసారి ఈ ప్రాంతంలో వర్షం పడడంతో భూమి కిందకి కుంగింది. స్థానికులు భయంతో వణికి పోతున్నారు

## లోకేష్ ఆరోపణలు నిరూపించాలి

**తిరుపతి** టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తనపై చేసిన ఆరోపణల్ని నిరూపించాలని సవాల్ చేశారు డిప్యూటీ సీఎం నారాయణస్వామి. వార్డు మెంబర్‌గా కూడా గెలవని లోకేష్.. రెడ్ బుక్ రాస్తున్నాడంటూ ఎద్దేవా చేశారు. తాను 200 ఎకరాలు భూమిని కబ్జా చేశానని లోకేష్ అంటున్నారని.. ఎక్కడ ఉందో చెప్పి నిరూపించాలన్నారు. తనపై లేనిపోని విమర్శలు చేస్తే వంశమే ఉండదన్నారు. 200 ఎకరాలు భూమిని కబ్జా చేశానని లోకేష్ తనను విమర్శిస్తున్నారని.. ఆ 200 ఎకరాలు ఎక్కడ ఉందో చెప్పి.. నిరూపిస్తే ఆ భూమిని వాళ్లకే ఇచ్చేస్తానన్నారు.తాను కాంగ్రెస్ వాదినని.. ఇప్పటికీ దళితులు కాంగ్రెస్ పార్టీతోనే జీవనం సాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్‌లో ఒక్క సీటు గెలుచుకోలేకపోయిందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు నోటాకు వచ్చిన ఓట్లు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీజేపీతో కలుస్తారు.

ఏపీలో టీడీపీతో కలుస్తారు.. ఏపీలో కూడా తెలంగాణ పరిస్థితి వస్తుందన్నారు.తెలంగాణ ఎన్నికల్లో కేవలం కేసీఆర్ కేటీఆర్ టార్గెట్‌గా రాజకీయం జరిగిందన్నారు. కొంతమందిని రెచ్చగొట్టి.. కాంగ్రెస్ గెలిచిందన్నారు. దీనివల్ల పరోక్షంగా చంద్రబాబుకు మేలు.. టీడీపీ నేతలు ఆనందం తప్ప ఏమీ జరగలేదన్నారు. అభివృద్ధిని అక్కడ అడ్డకుని కుతంత్రాలతో బీఆర్ఎస్‌ని ఓడించి కాంగ్రెస్‌ని గెలిపించారన్నారు. ఇదంతా ఎల్లో మీడియా, చంద్రబాబు ప్లాన్.. రేవంత్ రెడ్డి ఇప్పటికీ టీడీపీనే అన్నారు.వరద ప్రాంతాలలో సహాయ చర్యలు జరుగుతున్నాయన్నారు నారాయణస్వామి. తిరుపతి కాళహస్తి, గూడూరు ప్రాంతాలలో నష్టం జరిగిందని.. వాళ్లకి సాయం అందిస్తామన్నారు. రైతులకు తీవ్రంగా నష్టం జరిగిందని.. పంట నష్టం జరిగి, వాళ్లకి అంచనా వేసి.. త్వరలో నష్ట పరిహారం ఇస్తామన్నారు. అందుకే రైతులను ఆదుకుంటామని.. 20 రోజుల్లో నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. దేశంలో ఆర్థిక సమానత్వం, సామాజిక సమానత్వం జగన్ పాటిస్తున్నారన్నారు. అందుకే జగన్ అంటే తనకు అత్యంత గౌరవం.. పేదల పక్షపాతి జగన్ అన్నారు. విద్యా విధానం రాష్ట్రంలో చాలా బాగా అమలు అవుతుందని.. ప్రతి పేదవాడికి విద్యా వైద్యం అందుబాటులో ఉందన్నారు.

# రేవంత్ అనే నేను..

రేవంత్‌రెడ్డి. మంగళవారం రాత్రి డీకే శివకుమార్, మాణిక్కం ఠాగూర్‌తో భేటీ అయ్యారు. ఈ ఉదయం నుంచి కూడా ఏఐసీసీ పెద్దలను కలిసి ప్రమాణస్వీకారానికి ఆహ్వానించారు. ఉదయం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కూడా కలిశారు. తన ప్రమాణస్వీకారోత్సవానికి రావాలని ఆహ్వానించారు. రేవంత్‌రెడ్డి వెంట షబ్బీర్ అలీ, సుదర్శన్‌రెడ్డి ఉన్నారు. మరోవైపు హైదరాబాద్‌లోని రేవంత్‌రెడ్డి ఇంటి దగ్గర పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బారికేడ్లు ఏర్పాటు చేశారు. రేవంత్‌రెడ్డి ఇంటి దగ్గర పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీస్తున్నారు. ఇక బుధవారం మధ్యాహ్నం పార్లమెంట్‌కు వెళ్లి ప్రస్తుతం ఎంపీగా ఉన్న రేవంత్‌రెడ్డి పార్లమెంట్‌కు వెళ్లి తన ఎంపీ పదవికి రాజీనామా చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన రేవంత్‌రెడ్డి నేడు తెలంగాణ సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇక ఎల్బీస్టేడియంలో నేడు జరగనున్న రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారోత్సవానికి పెద్దసంఖ్యలో జనం తరలివచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో దానికి తగట్టుగా ఏర్పాట్లు చేశారు.

### అతిథులు వీరే

సీఎంగా రేవంత్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఏఐసీసీ నేతలు, ఇతర రాష్ట్రాల నేతలకు ఆహ్వానం పంపారు. కర్ణాటక సీఎం సిద్దరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఆ రాష్ట్ర మంత్రులకు ఆహ్వానం పంపించారు. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్, ఛతీస్‌ఘడ్ మాజీ సీఎం భూపేష్ బఘెల్, మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చౌహాన్, గతంలో ఇంఛార్జ్‌లుగా పనిచేసిన దిగ్విజయ్ సింగ్, వీరప్ప మొయిలీ, కుంతియా, వాయిలార్ రవి, మాణిక్కం ఠాగూర్, తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన చిదంబరం, మీరాకుమారి, సుశీల్ కుమార్ షిండే, కురియన్, మరికొందరు నేతలకు ఆహ్వానం పంపించారు. ఇక తెలంగాణ అమరుల కుటుంబాలకు కూడా ఆహ్వానం పంపినట్లు తెలిసింది. ప్రొఫెసర్ కోదండరాం, గాదె ఇన్నయ్య, హరగోపాల్, కంచ ఐలయ్యతోపాటు మరికొందరు ఉద్యమ కారులకు ఆహ్వానం పంపించినట్లు సమాచారం. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల అధినేతలకు కూడా ఆహ్వానం పంపించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు కూడా ఆహ్వానం పంపినట్లు వార్తలు వస్తుండగా ఆయన వస్తారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. తమిళనాడు సీఎం స్టాలిన్, ఏపీ సీఎం జగన్‌తోపాటు మాజీ సీఎం చంద్రబాబు, పలువురు సినీ నటులు, హైకోర్టు చీఫ్ జస్టిస్, వివిధ కుల సంఘాల నేతలకు, మేధావులకు ఆహ్వానం పంపినట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

# పాక్ ఆక్రమిత కశ్మీర్ ముమ్మాటికీ మనదే

తీసుకొస్తున్నట్టు ప్రకటించారు. కశ్మీరీ పండిట్‌లు అక్కడ భారీగా వలస వెళ్లిపోయారు. సొంత దేశంలోనే శరణార్థులుగా బతకాల్సి వచ్చింది. 46,631 కుటుంబాలు వలస వెళ్లాయి. వాళ్లందరికీ హక్కులిచ్చేందుకే ఈ బిల్ తీసుకొచ్చాం. ఈ బిల్ వాళ్లకు ప్రాతినిధ్యం వహిస్తుంది అన్నారు అమిత్ షా.ఇదే సమయంలో అప్పటి ప్రధాని నెహ్రూపైనా తీవ్ర విమర్శలు చేశారు అమిత్ షా. ఆయన చేసిన తప్పుల వల్లే కశ్మీర్ ఇన్నేళ్లుగా సమస్యలు ఎదుర్కొందని అసహనం వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని నెహ్రూ కారణంగానే రెండు తప్పుల వల్ల కశ్మీర్ ఇన్నేళ్లుగా సమస్యలు ఎదుర్కొంది. మన ఆర్మీ సరిగ్గా గెలిచే సమయంలో కాల్పుల విరమణ ప్రకటించారు. మరో మూడు రోజుల పాటు కాల్పులు జరిగి ఉంటే పీఓకే మన భూభాగంలోనే ఉండేది. ఇక రెండో తప్పు. మన అంతర్గత సమస్యని ఐక్యరాజ్య సమితి వరకూ తీసుకెళ్లడం. ఈ రెండు తప్పులే కశ్మీర్‌ని ఇలా చేశాయి అన్నారు అమిత్ షా.

# నిరాశ చెందవద్దు, త్వరలోనే మంచిరోజులు

కేసీఆర్ సర్కారు పోయిందని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేరనే నిరాశలో కాంగ్రెస్ ఓటర్లు కూడా ఉన్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. గత మూడు రోజులనుంచి ఇలాంటి సందేశాలు, వీడియోలు వస్తున్నాయని కార్యకర్తలకు వివరించారు. ఓడిపోయామని బాధపడాల్సిన అవసరం లేదని బాధ్యతాయుత విపక్షంగా పనిచేద్దామని అన్నారు. తెలంగాణ ప్రజలు 39 మంది ఎమ్మెల్యేలను ఇచ్చారన్న కేటీఆర్ కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం వారితో కలిసి పోరాడుతామని తెలిపారు. తెలంగాణకు ఉన్న ఏకైక గొంతు కేసీఆర్, బీఆర్ఎస్‌గా అభివర్ణించిన కేటీఆర్ తెలంగాణ ప్రజానీకం తమను వదులుకోదని విశ్వాసం వ్యక్తం చేశారు.అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అన్నింటినీ తెలంగాణ ప్రజలు రాసిపెట్టుకున్నారన్న కేటీఆర్.. అన్నింటినీ గమనిస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రజల విశ్వాసాన్ని గెలుపొందడం ఎంతో దూరంలో లేదని అభిప్రాయపడ్డారు. మరోవైపు సిరిసిల్లలో ఓటర్లకు డబ్బులు, మందులు పంచనని మాట ఇచ్చానన్న కేటీఆర్ ఆ మాటను నిలబెట్టుకున్నానని అన్నారు. ప్రజలు కూడా తనను గెలిపించి విశ్వాసాన్ని నిలబెట్టుకున్నారని అన్నారు. సిరిసిల్ల ఎమ్మెల్యేగా ప్రజల హక్కుల కోసం కొట్లాడుతానని వెల్లడించారు.

# చంద్రబాబుతో పవన్ భేటీ

చంద్రబాబుతో సమావేశం అయ్యారు. చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ ఇచ్చినప్పుడు పవన్ కల్యాణ్ వరుణ్ తేజ్ వివాహ వేడుకల కోసం ఇటలీలో ఉన్నారు. వచ్చిన తర్వాత సమావేశం అవుతారని అనుకున్నారు కానీ మధ్యంతర బెయిల్ షరతుల కారణంగా విమర్శలు వస్తాయని ఆగిపోయారు. తర్వాత చంద్రబాబు వైద్య చికిత్స కోసం సమయం కేటాయించడంతో పవన్ కల్యాణ్ సమావేశం కాలేకపోయారు. ఈ మధ్యలో టీడీపీ, జనసేన సమన్వయ కమిటీ సమావేశాలు కూడా జరిగాయి. ఇప్పుడు రెగ్యులర్ బెయిల్ రావడంతో చంద్రబాబు ఆలయాల సందర్శనలో ఉన్నారు.వర్షాల కారణంగా శ్రీశైలం పర్యటన వాయిదా పడటంతో హఠాత్తుగా పవన్ కల్యాణ్, నాదెండ్లతో సమావేశం ఖరారయింది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుని ఉంటారని భావిస్తున్నారు. సమావేశంలో లోకేష్ కూడా ఉండటం ప్రాధాన్యత సంతరించుకుంది. లోకేష్ పాదయాత్ర ముగింపు సభలో పవన్ కల్యాణ్ కూడా పాల్గొనాలని ఇప్పటికే నిర్ణయించారు. వచ్చే మూడు నెలల కాలంలో పూర్తి స్థాయిలో టీడీపీ, జనసేన ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. కలిసి ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా ఉమ్మడి మేనిఫెస్టోన గ్యారంటీ పేరుతో ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తున్నారు. ఇప్పటికే సీట్ల సర్దుబాటుపైనా రెండు పార్టీల మధ్య అంతర్గత చర్చలు ప్రారంభమైనట్లుగా చెబుతున్నారు. బలం ఉన్న స్థానాల్లోనే పోటీ చేస్తామని పవన్ కల్యాణ్ చాలా కాలంగా చెబుతున్నారు. అదే సమయంలో బీజేపీని కలుపుకుని వెళ్లే విషయం పైనా చర్చలు జరుగుతున్నాయని భావిస్తున్నారు. జగన్ మోహన్ రెడ్డి సర్కార్ కు బీజేపీ ఇలా సహకరిస్తున్నంత కాలం ఆ పార్టీతో కలిసి పనిచేయడం సాధ్యం కాదన్న వాదన టీడీపీలో ఉంది.

# ప్రభుత్వం బాగా చూసుకుందనే మాట రావాలి

వరదనీటిని పూర్తిగా తొలగించడంపై దృష్టిపెట్టాలి. అన్నిరకాల మానవ వనరులను దీనిపై పెట్టండి. ధ్యాసంతా ఇప్పుడు దీనిపై పెట్టాలి. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది. వారు అధైర్యపడాల్సిన పనిలేదు. ప్రతి రైతునూ ఆదుకుంటుంది.

పంటల రక్షణ, తడిసిన ధాన్యాన్ని, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం దగ్గర నుంచి అన్నిరకాలుగా తోడుగా ఉంటుంది. యుద్ధప్రాతిపదికన విద్యుత్‌ను పునరుద్ధరించాలి. రోడ్లు దెబ్బతిన్న ప్రాంతాల్లో రవాణా పునరుద్ధరణకు వెంటనే చర్యలు తీసుకోండి. దీన్నికూడా ప్రాధాన్యంగా తీసుకోండి. వర్షాలు తగ్గుముఖంపట్టిన ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టండి. అధికారులంతా బాగానే పనిచేస్తున్నారు. చెట్టుకూలి చనిపోయిన కానిస్టేబుల్ కుటుంబాన్ని కూడా ప్రభుత్వం ఆదుకుంటుంది. ఆ కుటుంబానికి రూ.30 లక్షల సహాయాన్ని అందిస్తాం. విధినిర్వహణలో ఉన్న ఉద్యోగుల స్థైర్యం నిలబడేలా ప్రభుత్వం తోడుగా నిలుస్తుంది. వాలంటీర్ల దగ్గరనుంచి పైస్థాయి ఉద్యోగుల వరకూ ఈ ప్రభుత్వం తోడుగా నిలుస్తుంది. వారిలో ఆత్మస్థైర్యాన్ని నిలబెట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది" అని సీఎం జగన్ సూచనలు చేశారు.

# కేసీఆర్ కోసం తరలివచ్చిన చింతమడక

ముందుకురికారు. వారికి అధినేత కేసీఆర్ అభివాదాలు చేశారు. కాగా, ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమిపాలైన విషయం తెలిసిందే. 60కిపైగా స్థానాల్లో గెలుపొంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలో కేసీఆర్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి అధికారిక నివాసం ప్రగతిభవన్‌ను ఖాళీ చేశారు. ఆ తర్వాత నేరుగా ప్రైవేట్ వాహనాల్లో ఎర్రవెల్లి ఫాంహౌస్ చేరుకున్నారు. ప్రస్తుతం అక్కడే ఉన్నారు. కాగా, బీఆర్ఎస్ పార్టీ 39 స్థానాల్లో వజయం సాధించి ప్రతిపక్ష పాత్రను పోషించనుంది. కాంగ్రెస్ పార్టీకి శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్ తెలంగాణ అభివృద్ధి కోసం ఆ ప్రభుత్వానికి సహకరిస్తామని చెప్పారు. సమర్థవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని వెల్లడించారు.

# ఏపీకి కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు

ఈసీ టూర్ ఖరారైంది. ఏపీలో ప్రస్తుతం ఓటర్ల తుది జాబితా తయారవుతోంది. జనవరి 5 నాటికి ఈ తుది జాబితాను ఎన్నికల సంఘం ప్రచురించబోతోంది. అంతకంటే ముందే ఈసీ బృందం రాష్ట్రంలో పర్యటించబోతోంది. రాష్ట్రంలో భారీ ఎత్తున ప్రతిపక్షాల ఓట్ల తొలగింపు జరుగుతోందన్న ఫిర్యాదులు, అదే సమయంలో అధికార వైసీపీ కూడా ఓట్ల తొలగింపుతో పాటు తెలంగాణలో ఓటు వేసిన వారు తిరిగి ఇక్కడ ఓటు వేయకుండా అడ్డుకోవాలని కోరుతున్న నేపథ్యంలో ఈసీ టూర్ ప్రాధాన్యం సంతరించుకుంది.ఇప్పటికే వైసీపీ, టీడీపీ నేతలు రాష్ట్రంలో ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనాకు భారీ ఎత్తన ఫిర్యాదులు చేస్తున్నారు. దీనిపై ఆయన తీసుకుంటున్న చర్యలపైనా విపక్షాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా ఈసీ ఆదేశాలను 8 జిల్లాల కలెక్టర్లు పట్టించుకోవడం లేదని, అయినా ఈసీ చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నాయి. ఇదే అంశంపై రేపు విపక్ష నేత చంద్రబాబు ఢిల్లీకి వెళ్లి సీఈసీకి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో 22, 23 తేదీల్లో పర్యటించనున్న కేంద్ర ఎన్నికల సంఘం అధికారుల బృందం రాజకీయ పార్టీలతో సమావేశమై వారి నుంచి అభ్యంతరాలను స్వీకరించబోతోంది. వీటి ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఏపీలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు ఈసీ ఏర్పాట్లు చేస్తోంది. అన్నీ సవ్యంగా జరిగితే వచ్చే ఏడాది ఏప్రిల్ లో సార్వత్రిక ఎన్నికలతో పాటే ఏపీ అసెంబ్లీ ఎన్నికలు కూడా నిర్వహిస్తారు.

# తుఫాన్ బాధితులకు ఉల్లిపాయలు బంగాళదుంపలు పంపిణీ

**తిరుపతి** మిజాంగ్ తుఫాను బాధితులను ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని మార్కెటింగ్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సి.రామాంజనేయులు అన్నారు.:గత మూడు రోజులుగా కురిసిన మిజాంగ్ తుఫాను కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ముఖ్యంగా తీర ప్రాంతానికి దగ్గరలో గల నెల్లూరు తిరుపతి జిల్లాలు తుఫాను ప్రభావానికి లోనయ్యాయి. ఈ క్రమంలో ప్రభుత్వం తుఫాను బాధితులకు సహాయార్థం నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడానికి నడుం బిగించింది. తిరుపతి కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి సూచనలు మేరకు జాయింట్ కలెక్టర్ డి.కే బాలాజీ నేతృత్వంలో కడప మార్కెటింగ్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సి.రామాంజనేయులు తిరుచానూరు వద్దగల మార్కెట్ యార్డ్ లో బుధవారం ఉల్లిపాయలు బంగాళదుంపలు ఉచిత పంపిణీకి ప్యాకింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపుగ 21000 కుటుంబాలకు 4000 కేజీల ఉల్లిపాయలు నాలుగు వేల కేజీల బంగాళదుంపలు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రతి ఒక్క కుటుంబానికి కేజీ ఉల్లిపాయలు కేజీ బంగాళదుంపలు ప్యాకింగ్ చేసి ఇస్తున్నట్లు తెలియజేశారు. ప్రస్తుతానికి గూడూరు డివిజన్ లో గల చిల్లకూరు మండలానికి పంపిస్తున్నట్లు తెలిపారు. తరువాత సూళ్లూరుపేట నాయుడుపేట వెంకటగిరి లకు పంపనున్నట్లు అన్నారు. ఉల్లిపాయలు బంగాళదుంపలతో పాటుగా పౌర సరఫరా శాఖావారు 25 కేజీల బియ్యాన్ని ఒక లీటర్ పామాయిల్ని ఒక కేజి కందిపప్పును ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అడిషనల్ డైరెక్టర్ గంగయ్య తిరుచానూరు మార్కెట్ యార్డ్ సెక్రటరీ జానకిరామ్, మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**- 67వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన మండల అధికారులు,నాయకులు.**







**తుగ్గలి :** భారతదేశంలో బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశాడని తుగ్గలి తహసిల్దార్ రవి తెలియజేశారు.బుధవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ రాముడు,విఆర్ఓ రహిమాన్ మరియు తమ సిబ్బందితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు.ప్రజలు అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో జీవించాలని ఆయన తెలియజేశారు.దేశంలోని ప్రజలు భారత రాజ్యాంగం పట్ల మరియు చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకొవాలని ఆయన తెలియజేశారు.అదేవిధంగా మారెళ్ల గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి తుగ్గలి ఎస్సై మల్లికార్జున,సర్పంచ్ గౌరవ సలహాదారుడు సుధాకర్ రెడ్డి తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలందరూ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని నడుచుకోవాలని ఆయన తెలియజేశారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం తుగ్గలిలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మండల టిడిపి నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకటరాముడు చౌదరి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొత్తూరు శివరాముడు,అమినాబాద్ గ్రామపంచాయతీ సర్పంచ్ గౌరవ సలహాదారుడు మధుబాబు,బీసీ సెల్ మండల కార్యదర్శి మల్లికార్జున,మాజీ ఎంపీటీసీ సభ్యులు వల్లే వెంకటేష్,తుగ్గలి యూనిట్ ఇంచార్జ్ కృష్ణయ్య,టిడిపి నాయకులు పురిమిట్ల వెంకటేష్ తదితరులు పాల్గొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వరంలో రౌండ్ టేబుల్ సమావేశం

**పత్తికొండ** భార్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు సాయిబాబా గుడి నందు ధ్యాన మందిరంలో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజల ఆస్తులకు భద్రతలేని చట్టం రద్దు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి పట్టణంలోని,న్యాయవాదులు, రాజకీయ మరియు ప్రజా సంఘాల నాయకులు.హాజరయ్యారు.సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజల ఆస్తులకు ఇబ్బందికరంగా ఉన్న చట్టాన్ని వ్యతిరేకించడానికి ప్రతి ఒక్కరు విషయం తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రశ్నించడం ద్వారానే ప్రజాస్వామ్యంలో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. భూకబ్జాదారులకు అవినీతి అక్రమార్కులకు లాభం చేకూర్చే భూ హక్కు చట్టం 27ను రద్దు అయ్యే వరకు పోరాటం చేయాలని . కావున అందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని విలువైన సలహాలు సూచనలు ఇచ్చి భవిష్యత్ తరాలను కాపాడుకోవాలని ఆయన కోరారు.

# తుఫాన్‌తో పంటలకు తీవ్ర నష్టం

**భద్రాద్రి కొత్తగూడెం** అశ్వారావుపేట నియోజకవర్గంలోని రైతులు వరి పత్తి వేరుశనగ మిరప కూరగాయలు పంటలతో పాటు వర్జినియా పొగాకు సాగు చేస్తున్నారు. వర్షభావ పరిస్థితులు చీడపీడలు ఎదుర్కొని ఎలాగోలా పంట సాగు చేసిన రైతన్నకు మిచ్చాంగ్ తుఫాన్ రూపంలో సర్వం నీటిపాలు చేసి తీవ్ర నష్టం వాటిల్లింది. వరి పంట కోసి పొలాల్లో ఉంచిన వరి పనలు వర్షానికి తడిసి నీటిలో నానిపోయాయి. అలాగే అశ్వారావుపేట మండల వ్యాప్తంగా సుమారు 800 ఎకరాల్లో వేరుశనగ పంట కాల పరిమితి పూర్తి కావడంతో పీకి చేలోనే అరబెట్టారు ఒక్కసారిగా వచ్చిన తుఫాన్ దెబ్బకు 48 గంటలుగా వర్షానికి నానిపోయి కాయలు ఊలిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అశ్వారావుపేట నార్మవారిగూడెం కి చెందిన పాకనాటి నాగు అనే రైతుకు చెందిన మూడేకరాలు కాకర పందిరి,గుర్రాలచెరువు కు చెందిన మంగరాజు 2ఎకరల కాకర పందిరి పూర్తిగా నెలకొరిగి సర్వనాశనం అయ్యిందని ఒక్కోపందిరికి రెండు లక్షలు పెట్టుబడి అయ్యేందని కాపు కోతకు సిద్ధంగా ఉందని మొత్తం నాశనం అయ్యిందని పెట్టుబడితో సహా మొత్తం భూమిలో కలిసిపోయిందని చెబుతూ రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.తుఫాన్ దెబ్బకు రోడపై చెట్లు కులాయి. మారుతీ నగర్లో చెట్టు పడి ఒక ఇల్లు కూలింది. నియొజవర్గ వ్యాప్తంగా అనేక ఇల్లు నీట మునిగాయి.. రాష్ట్రీయ రహదారిపై నుండి నీరు ప్రవహించింది.

# నాలుగు ప్రకాశం బ్యారేజ్ గేట్లు ఎత్తివేసిన అధికారులు

**విజయవాడ :** ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న వరద నీటికి తోడు జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వాగులు, వంకలు, పొంగిపొర్లుతున్నాయి. దీంతో కృష్ణ నది పై విజయవాడ వద్ద ఉన్న ప్రకాశం బ్యారేజీ కి వరద తాకిడి భారీగా పెరిగింది. బ్యారేజీ నిల్వ సామర్థ్యం 3.09 టీఎంసీలు మించి వరద నీరు ఉండడంతో అధికారులు గేట్లను ఎత్తి మిగులు జలాలను దిగువకు విడుదల చేస్తున్నారు. బుధవారం ఉదయం 10 గంటల సమయంలో బ్యారేజీ వద్ద 12 అడుగుల నీటి నిల్వను ఉంచుతూ దిగువకు సుమారు 7వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం బ్యారేజీ వద్ద నాలుగు గేట్లను ఒక అడుగు మేర ఎత్తి దిగువకు 6667 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఇన్ఫ్లో2908 క్యూసెక్కులుగా ఉండగా అవుట్ ఫ్లో 7వేల క్యూసెక్కులు గా ఉంది. ఇటీవల జిల్లా వ్యాప్తంగా భారీగా వర్షాలు కురిసిన నేపథ్యంలో కుడి అలమ కాలుములకు సాగునీటి విడుదలను అధికారులు నిల నిలుపుదల చేశారు. బిరబిరా పారుతున్న కృష్ణమ్మ సాగరే ఒడిలో కలిసేందుకు పరుగులు తీస్తోంది.బ్యారేజి నుండి దిగువకు వరద నీటిని విడుదల చేస్తున్న నేపథ్యంలో నదీ తీర ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు

# బద్వేల్‌లో డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**బద్వేలు** బద్వేలు పట్టణం లో నెల్లూరు రోడ్డు లో అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం అంబేద్కర్ 67 వ వర్ధంతి వేడుక అంబేద్కర్ భవన అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బండి జకరయ్య ఆధ్వర్యాన ముఖ్య అతిథులుగా బద్వేలు శాసన సభ్యులు డా.సుధ ఆహ్వానితులుగా ,నగర కర్పొరేషన్ రాష్ట్ర ఛేర్మెన్ జి.రమణమ్మ, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి యాదవ్,వైయస్సార్ సి.పి గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జి జి.శ్రీనివాసులు,నియోజకవర్గ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, యస్.సి,యస్.టి మానిటరింగ్ కమిటి సభ్యులు సి.నారాయణ, వైయస్ఆర్ సి.పి జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి పంచాయితీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నాగరాజు,మునిసిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి హాజరై విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా యం.యల్.ఎ డా.సుధ మాట్లాడుతూ ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 న మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలో ఒక అస్పృశ్య మహర్ కుటుంబంలో పుట్టి కుల నిర్మూలనకు,సమసమాజ నిర్మాణానికి అవమానాల అగ్నిలో పదునెక్కిన వ్యక్తిత్వం గల కుల నిర్మూలన పోరాట యోధులు అంబేద్కర్ అని అన్నారు.

రాజ్యాంగంలో సర్వమానవులకూ సమాన హక్కులను కల్పించిన దార్శనికుడు,హిందూ కోడ్ బిల్లు ఆమోదించనందుకు కేంద్ర న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించిన మహనీయులు అంబేద్కర్ అని కొనియాడారు.ఆయన ఆశయాల సాధన అందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు.అనంతరం పూలే ఆశయ సాధన సమితి ఛైర్మెన్ గురుమూర్తి కుల "నిర్మూలన పోరాట యోధులు అంబేద్కర్ "పుస్తకాలను యం.యన్.ఎ చేతుల ద్వార పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రమణ,మాజీ కౌన్సిలర్ బాబు,వైయస్సార్ సి.పి నాయకులు పి.అనిల్ కుమార్, శిద్దమూర్తి జయరామి రెడ్డి,యన్.రాజశేఖర్, జి.ప్రతాప్ తిరుపాల్,సి.పి.ఐ నాయకులు వెంకటసుబ్బయ్య, బాలు యం.ఆర్.పి.యస్ రాష్ట్ర నాయకులు యన్.చెన్నయ్య, మాల మహానాడు రవి,పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకులు యం.పిచ్చయ్య, డి.హెచ్.పి.యస్ పి.వెంకటరమణ, లక్ష్మణ్ ,దళిత నాయకులు జె.టి చారి, యు.మునెయ్య,యస్.రోం, అనిల్,బి.సి సంఘ నాయకులు వెంకటరమణ యాదవ్, పూలే ఆశయ సాధన సమితి సభ్యులు రంగరాజు,డి.బి.యఫ్ రాష్ట్ర నాయకులు చిన్నయ్య ,డివైఎఫ్ఐ నాయకులు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# బలహీనపడ్డ మిచౌంగ్ తుఫాన్

**విజయవాడ** రాష్ట్రాన్ని అతలాకుతం చేసిన మిచౌంగ్ తుఫాన్ బలహీనపడింది. ఉత్తరం వైపు పయనిస్తూ మరింత బలహీనపడే అవకాశం వుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు – శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశంవుంద.
విశాఖ, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూ.గో, ప.గో, గుంటూరు, బాపట్ల, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయి. – మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారుల హెచ్చరించారు.

# డాక్టర్ అంబెద్కర్‌కు సీఎం జగన్ నివాళులు

**అమరావతి** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్.జగన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హోంశాఖ మంత్రి తానేటి వనిత, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున, ఎంపీ నందిగం సురేష్, ప్రభుత్వ సలహాదారు(సామాజిక న్యాయం) జూపూడి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# బెంబెలెత్తిస్తున్న పాములు

**కోనసీమ** గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల ప్రభావంతో కోనసీమలో పాములు హల్చల్ చేస్తున్నాయి. పొలాలు కొబ్బరి తోటలో ఉన్న విష సర్పాలు వర్షపు నీటితో మునిగిపోవడంతో అవి ఇళ్లల్లోకి చెట్లపైకి, చొరబడుతున్నాయి.

దీంతో పాములు బెడదతో జనం భయాందోళన చెందుతున్నారు. మరోపక్క కరెంటు లేక పోవడంతో విషర్పాలు ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలు కావడంతో పాములు వల ఏదైనా ఇబ్బంది ఏర్పడితే ఏమిటనే ఆందోళన చెందుతున్నారు. మరోపక్క ప్రస్తుతం నేపథ్యంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లో పాముకాటుకు అవసరమైన యాంటీ వినం ఇంజక్షన్స్ అందుబాటులో ఉంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రమాణ స్వీకార మహోత్సవానికి రావాలి

**- ఢిల్లీ పెద్దలను ఆహ్వానించిన రేవంత్ రెడ్డి**

తెలంగాణ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా గురువారం ప్రమాణస్వీకారం చేయబోతున్న కార్యక్రమానికి రావాలని రేవంత్ కాంగ్రెస్ అగ్రనేతలను ఆహ్వానించారు. మంగళవారంరాత్రి ఢిల్లీకి చేరుకున్న రేవంత్ గురువారం సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలను కలిసి ఆహ్వానించారు.ఎల్ బి స్టేడియంలో గురువారం మ ధ్యాహ్నం 1.04 గంటలకుకి పదవీ బాధ్య తలు స్వీకరించనున్న విషయం తెలిసిందే.

# తల్లి శ్రీదేవి గౌనులో మెరిసిన ఖుషికపూర్

బాలీవుడ్‌తోపాటు సౌత్‌లో కూడా స్టార్ ఇమేజ్‌ను సొంతం చేసుకుంది అలనాటి తార దివంగత నటి శ్రీదేవి. అదే తరహాలో ఆమె పెద్ద కుమార్తె జాన్వీ కపూర్ కూడా ఇప్పటికే ఇండస్ట్రీలో మంచి పేరు తెచ్చుకుంది. తల్లి అడుగుజాడల్లో నడుస్తూ ఇండస్ట్రీలో దూసుకెళ్తోంది. ఇప్పుడు శ్రీదేవి చిన్న కుమార్తె ఖుషి కపూర్ కూడా హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఖుషి ' ది ఆర్చీస్' చిత్రం ద్వారా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ తనయ సుహానా ఖాన్ కూడా నటిస్తోంది. ముంబైలోని నీతా ముకేశ్ అంబానీ కల్చరల్ సెంటర్‌లో గత రాత్రి ఈ చిత్ర ప్రీమియర్ షో నిర్వహించారు.ఈ షోకు జాన్వీ కపూర్‌తో పాటు బాలీవుడ్ తారలంతా హాజరయ్యారు. ఇక ఈ షోలో ఖుషి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తొలి చిత్రం కావడంతో సెంటిమెంట్‌గా తన తల్లి శ్రీదేవి డ్రెస్‌లో ఈవెంట్‌కు హాజరై అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. బంగారు వర్ణంలోని స్ట్రాప్‌లెస్ గౌను ధరించి తన తల్లికి ప్రత్యేకమైన రీతిలో నివాళు లర్పించింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు శ్రీదేవిని గుర్తు చేసుకుంటూ కామెంట్స్ చేస్తున్నారు. 2013లో ఐఐఎఫ్ఏ అవార్డ్స్ వేడుకలో శ్రీదేవి ఇదే గౌను ధరించారు. రెడ్ కార్పెట్‌పై శ్రీదేవి ఈ గౌనుతో నడిచి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇప్పుడిదే గౌనును ఖుషి ధరించి అందరినీ ఆకర్షించింది. అంతేకాదు, తల్లి ఆభరణాలను కూడా వేసుకుంది. షారుఖ్ ఖాన్ గారాలపట్టి సుహానా ఖాన్, శ్రీదేవి చిన్న కుమార్తె ఖుషీ కపూర్, అమితాబ్ మనువడు అగస్త్య నంద ప్రధాన పాత్రల్లో అరంగేట్రం చేస్తున్న చిత్రం 'ది ఆర్చీస్' (ఙష్టవ ంతీఇ-ష్త్రతివబ ఓనీలతివ). గల్లీ బాయ్, జిందగీ నా మిలేగీ దోబారా, లస్ట్ స్టోరీస్ చిత్రాల ఫేం బాలీవుడ్ స్టార్ దర్శకురాలు జోయా అక్తర్ ఈ సినిమాను డైరెక్ట్ చేస్తున్నారు. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ లో డిసెంబర్ 7 ఈ చిత్రం విడుదలకానుంది. ఈ సినిమాను 1964 ఇయర్‌లో జరిగిన కథగా తెరకెక్కించగా.. బాల్యం, టీనేజీలో జరిగిన సంఘటనల ఆధారంగా రూపొందింది.




# డీప్‌ఫేక్ బారిన ప్రియాంకచోప్రా

డీప్‌ఫేక్ వీడియోస్ ఈ పదం ప్రస్తుతం దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారింది. అందుకు కారణం హీరోయిన్ల ఫేక్ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడమే. డీప్‌ఫేక్ వీడియోలను కట్టడి చేసేందుకు కేంద్రం ఓ వైపు కఠిన చర్యలు చేపడుతున్నప్పటికీ.. దేశంలోని టాప్ హీరోయిన్లు మాత్రం ఒకరి తర్వాత ఒకరు దీని బారిన పడుతూనే ఉన్నారు. ఇప్పటికే నేషనల్ క్రష్‌గా పేరుపొందిన దక్షిణాది తార రష్మిక మందన్నా, బాలీవుడ్ స్టార్ నటులు కత్రినా కైఫ్, కాజోల్, ఆలియా భట్‌కు సంబంధించిన మార్ఫింగ్ వీడియోలు నెట్టింట వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా గ్లోబల్ స్టార్‌గా పేరుపొందిన బాలీవుడ్ స్టార్ నటి ప్రియాంక చోప్రా సైతం డీప్‌ఫేక్ బారిన పడ్డారు. పీసీకి సంబంధించిన వీడియో ఒకటి ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. అయితే, ఈ సారి ఆకతాయిలు నటి ముఖం మార్చకుండా వాయిస్‌ను మార్చేయడం గమనార్హం. ప్రియాంక గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన వీడియోకు ఇప్పుడు వాయిస్ మార్చేసి వైరల్ చేశారు. ఆ వీడియోలో ఆమె ఓ నకిలీ బ్రాండ్‌ను ప్రమోట్ చేస్తున్నట్లు క్రియేట్ చేశారు. ఆ బ్రాండ్ కారణంగా 2023లో తన వార్షిక ఆదాయం భారీగా పెరిగిందని.. అందరూ దాన్ని ఉపయోగించాలని పీసీ చెప్తున్నట్లుగా వీడియోను రూపొందించారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది. ఇది చూసిన నెటిజన్లు మండిపడుతున్నారు. ఇలా కూడా క్రియేట్ చేస్తున్నారా అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా డీప్‌ఫేక్ వీడియోలు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. సినీతారలు ఒకరి తర్వాత ఒకరు వీటి బారిన పడుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ మార్ఫింగ్ ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సినీఇండస్ట్రీని తీవ్ర కలవరానికి గురిచేస్తున్నాయి. ముందుగా నటి రష్మిక మందన్నా సంబంధించిన ఓ డీప్‌ఫేక్ వీడియో వైరల్ అయిన విషయం తెలిసిందే. జారా పటేల అనే ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌కి సంబంధించిన వీడియోకి రష్మిక ముఖాన్ని మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అదికాస్తా వైరల్‌గా మారింది. దీనిపై నెటిజన్లు, సినీ ప్రముఖులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆ తర్వాత బాలీవుడ్ నటులు కత్రినాకైఫ్, కాజోల్, ఆలియా భట్ కూడా డీప్‌ఫేక్ బారిన పడ్డారు. మరోవైపు డీప్‌ఫేక్ వీడియోలపై కేంద్ర ఐటీ శాఖ తీవ్రంగా స్పందించింది. డీప్‌ఫేక్ కట్టడికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపింది. ఈ మేరకు సోషల్ మీడియా సంస్థలకు కూడా నోటీసులు ఇచ్చినట్లు వెల్లడించింది.



**మార్ఫింగ్ చేస్తే మూడేండ్ల జైలు శిక్ష.. :** సోషల్ మీడియా కంపెనీలకు కేంద్రం ఓ అడ్వయిజరీని కూడా జారీ చేసింది. కృత్రిమ మేధ (ఏఐ)తో కంటెంట్‌ను తయారుచేస్తూ తప్పుదోవ పట్టిస్తున్న వాటిపై 24 గంటల్లోగా చర్యలు చేపట్టాలని ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్..తదితర సోషల్ మీడియా సంస్థలకు సూచించింది. ఐటీ చట్టం-2000 సెక్షన్ 66-డీ కింద చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు అవకాశముందని తెలిపింది. కం ప్యూటర్ సాంకేతికతను ఉపయోగించి వ్యక్తుల్ని మోసగిస్తే ఈ సెక్షన్ కింద రూ.లక్ష వరకు జరిమానా, మూడేండ్ల జైలు శిక్ష విధించే అవకా శముందని అడ్వైయిజరీలో కేంద్రం గుర్తు చే సింది. ఐటీ నిబంధనావళిలో రూల్ 3(2) (బీ) ను ఉపయోగించి తప్పుడు వీడియోలను, కంటెంట్‌ను తొలగించవచ్చునని తెలిపింది. ఫిర్యాదుఅందిన 24 గంటల్లోగా మార్ఫింగ్ వీడి యోలు,ఫొటోలపై చర్యలు చేపట్టాలని పేర్కొన్నది.

# హనుమాన్ ట్రైలర్ తేదీ వచ్చేసింది

టాలీవుడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం హనుమాన్. భారతీయ ఇతిహాసాల్లోని హనుమంతుని కథ స్ఫూర్తితో ఈ సినిమాను రూపొందిస్తున్నట్టు తెలుస్తుండగా, ఇందులో జాంబి రెడ్డి కథానాయకుడు తేజ సజ్జా హీరోగా నటిస్తున్నాడు. ఇక సూపర్ హీరో సిరీస్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదల చేసిన టీజర్ హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో అందరినీ ఇంప్రెస్ చేస్తోంది. యూనివర్సల్ ప్రేక్షకులను సైతం ఆకట్టుకునే హై టెక్నికల్ వాల్యూస్‌తో కట్ చేసిన విజువల్స్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. ఇదిలా ఉంటే.. ఈ సినిమా ట్రైలర్ ఎప్పుడు వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అంటూ ప్రేక్షకులు తెగ వెయిటింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే సినిమా ట్రైలర్‌కు సంబంధించి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. హనుమాన్ ట్రైలర్ అనౌన్స్‌మెంట్‌ను డిసెంబర్ 12న ప్రకటించనున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఇక ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.



# మళ్లీ భర్త డైరెక్షన్‌లో నటించనున్న నయనతార

లేడి సూపర్ స్టార్ నయనతార జోరు మామూలుగా లేదు. ఇటీవలే షారుక్ ఖాన్ 'జవాన్'తో నేషనల్ వైడ్ బ్లాక్ బస్టర్‌ని అందుకున్న ఈ భామ.. తాజాగా 'అన్నపూరణి' . సినిమాతో మరో బ్లాక్ బస్టర్ అందుకుంది. నయన్ కెరీర్‌లో 75వ సినిమాగా వచ్చిన ఈ సినిమాను నీలేష్ కృష్ణ దర్శకత్వం వహించాడు. ఇదిలా ఉంటే.. ఈ సూపర్ స్టార్ తాజాగా మరో కొత్త సినిమాతో వస్తుంది. అయితే ఈ సినిమాలో నయనతార ఓ యంగ్ హీరోకు అక్కగా నటించనున్నారట. తన భర్త విఘ్నేశ్ శివన్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో నయన్ సిస్టర్ రోల్ చేయబోతుంది. 'లవ్ టుడే' సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేసిన డైరెక్టర్ కమ్ హీరో ప్రదీప్ రంగనాథన్‌తో విఘ్నేశ్ శివన్ ప్రస్తుతం ఒక సినిమా చేయబోతున్నాడు. అయితే ఈ సినిమాలోనే ప్రదీప్‌కు అక్కగా నయనతార నటించనున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ జాన్వీ కపూర్ నటించనున్నట్లు సమాచారం.

అయితే ఈ విషయంపై మూవీ మేకర్స్ ఇంకా అధికారిక అనౌన్స్‌మెంట్ చేయలేదు. మరోవైపు కమల్ హాసన్, మణిరత్నం కాంబోలో వస్తున్న తన డ్రీమ్ ప్రాజెక్ట్‌లో నటిస్తుంది నయనతార. అంతకుముందు విఘ్నేశ్ శివన్ డైరెక్షన్‌లో వచ్చిన నానుమ్ రౌడి ధాన్, కత్తువాకుల రెండు కాదల్ చిత్రాలలో నయనతార హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలు బాక్సాఫీస్ వద్ద హిట్గా నిలిచాయి.



# పెళ్లిపీటలెక్కబోతున్న టాలీవుడ్ హీరోయిన్





రంగులరాట్నం, ఉనికి, తెల్లవారితే గురువారం చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న టాలీవుడ్ అందాల హీరోయిన్ చిత్ర శుక్ల పెళ్లిపీటలెక్కబోతుంది. మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ పోలీస్ అధికారితో చిత్ర శుక్ల ఏడడుగులు వేసేందుకు రెడీ అయింది. మరో రెండు రోజుల్లో వివాహం జరగనుండగా, ప్రస్తుతం ఈ ఇద్దరూ పెళ్లికి ముందు జరిగే కార్యక్రమాల్లో బిజీగా ఉన్నారు. ఇక ఈ కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలను చిత్ర శుక్ల సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. మధ్యప్రదేశ్‌కి చెందిన చిత్ర శుక్లా.. పులి, నేను శైలజ లాంటి సినిమాల్లో సైడ్ క్యారెక్టర్‌గా నటించి తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 2016 లో శ్రీవిష్ణు హీరోగా వచ్చిన 'మా అబ్బాయి సినిమాతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అనంతరం తెలుగులో 'రంగుల రాట్నం', సిల్లీ ఫెలోస్, తెల్లవారితో గురువారం, పక్కా కమర్షియల్, ఉనికి, హంట్ తదితర చిత్రాల్లో నటించింది.

# బీజేపీకి బీఆర్ఎస్ ఓటు బదిలీ?

## - తెలంగాణలో కమలానికి దారి దొరికినట్లేనా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా అనూహ్య ఫలితాలు సాధిస్తున్న బీజేపీకి. తెలుగు రాష్ట్రాల్లో మాత్రం నిరాశ తప్పడం లేదు. ఏపీలో అసలు బేస్ ఇంకా దొరకలేదు. కానీ తెలంగాణలో మాత్ర కొన్ని ప్రోత్సాహకర ఫలితాలు సాధిస్తున్నారు. ద్వితీయ శ్రేణి నాయకత్వం క్రమంగా పెరుగుతోంది. తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో అగ్రనేతలు అనే వాళ్లంతా ఓడిపోగా కొత్తవారు గెలిచారు. ఇది ప్రత్యామ్నాయ నాయకత్వం ఎదుగుతోందనడానికి సాక్ష్యం అనుకోవచ్చు. నిజానికి బీజేపీకి తెలంగాణలో వచ్చిన హైప్ తో పోలిస్తే వచ్చిన ఫలితాలు తక్కువే. కానీ ఈ ఫలితాలను బేస్ చేసుకుని రాజకీయ వాతావరణాన్ని ఉపయోగించుకుని ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగే అవకాశం మాత్రం ఉంది. ఈ అవకాశాన్ని బీజేపీ నేతలు ఎలా ఉపయోగించుకుంటారన్నది కీలకం.

### సీనియర్లు అందరూ ఓటమి

ఈటల రాజేందర్, బండి సంజయ్, ధర్మపురి అరవింద్ బీఆర్ఎస్ అభ్యర్థుల చేతిలో ఓడిపోయారు. బండి సంజయ్‌ని మార్చిన తర్వాత బీజేపీ రాష్ట్రంలో బలహీనపడిందని ఎక్కవ మంది అభిప్రాయం. వీరి ముగ్గరి ఓటమి ఆ పార్టీలో అనేక చర్చలకు కారణం అవుతోంది. ప్రజలు తమ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయకపోతే ఆదరించని, ప్రజాక్షేత్రంలో వారికి ఓటమి తప్పదని వీరిద్దరి ఓటమి స్పష్టం అయిందని అంటున్నారు. వీరు ముగ్గురు అంతర్గత రాజకీయాలు చేస్తూ పార్టీని ఇబ్బంది పెట్టారు ప్రజలకూ అందుబాటులో లేరని ఆ పార్టీ నేతలు చెప్పుకొస్తున్నరు. సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నంత కాలం ఆయనకు, ఈటల వర్గానికి పొసగలేదు. కేసీఆర్‌పై కోపంతోనో, రేవంత్‌రెడ్డిని బూచిగా చూపెట్టి పార్టీని వీడిన కోమటిరెడ్డి వాళ్లు చివరికి హ్యాండిచ్చారు. జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలను బీజేపీలోకి తీసుకుని రావడానికి ఈటల నేతృత్వంలో జరిపిన చర్చలు జరిపారు. కానీ తీసుకు రాలేకపోయారు. తనకు తానే సీఎం అభ్యర్థిగా ప్రమోట్ చేసుకోవడానికి హుజురాబాద్‌ను వదిలి గజ్వేల్‌కు వెళ్లారు. చివరికి అక్కడా ఓడిపోయారు. కారణం ఏమైనా అగ్రనేతలు పరాజయాన్ని చూడాల్సి వచ్చింది. పార్టీ చీఫ్ కిషన్ రెడ్డి అసలు పోటీ చేయలేకపోయారు.

### తెరపైకి కొత్త నాయకత్వం

అగ్రనేతలే గెలవకపోతే ఇంకెవరు గెలుస్తారులే అనుకున్నారు. కానీ ఉత్తర తెలంగాణలో పార్టీ పరిస్థితి చాలా మెరుగుపడిందని ఓటర్లు ఇచ్చిన తీర్పుతో స్పష్టమయింది. ఆదిలాబాద్ లో పదింటిలో నాలుగు స్థానాలను గెలుచుకున్నారు. ఇది ఊహించని విజయమే. నిజానికి ఆదిలాబాద్ జిల్లాలో బీజేపీ క్రమంగా బలోపేతం అవుతూ వస్తోంది. మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉండటంతో పాటు బీజేపీ మార్క్ హిందూత్వ రాజకీయాలకు అక్కడి ప్రజలు ఆకర్షితులవుతూ వస్తున్నారు. ఆదిలాబాద్ సాధారణంగా గిరిజనులు ఎక్కువగా ఉండే ప్రాంతం అయినా బీజేపీ అనూహ్యంగా పట్టు పెంచుకోవడం ఆసక్తికరమే. అలాగే ఆదిలాబాద్ ను ఆనుకుని ఉండే నిజామాబాద్ జిల్లలోనూ మూడు స్థానాలను బీజేపీ గెల్చుకుంది. ఇంకా రెండు, మూడు స్థానాలను గెలుచుకునే అవకాశాన్ని కొద్దిలో మిస్సయింది. కరీంనగర్ జిల్లలోనూ గట్టి ప్రభావమే చూపించింది. మొత్తంగా ఉత్తర తెలంగాణలో ఏడు చోట్ల విజయం సాధించడమే కాకుండా పదిచోట్లకుపైగా రెండో స్థానంలో నిలిచింది.

### బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ ను గా పొందిన బీజేపీ

ఈ ఎన్నికలలో వచ్చిన కీలక మార్పు బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ ను బీజేపీ అత్యధికంగా పొందడం. ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ కు తగ్గిన ఓట్ల శాతం 80 శాతం బీజేపీకి ట్రాన్స్ ఫర్ అయింది. ఈ కారణంగా అక్కడ బీఆర్ఎస్ బలహీనపడింది. బీజేపీ బలపడింది. కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. నిజానికి ఉత్తర తెలంగాణలో కాంగ్రెస్ బలహీనంగా ఉందనుకున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పోటీ జరిగే అవకాశం ఉందనుకున్నారు. కానీ సీన్ మారపోయింది. కాంగ్రెస్ మొదటి ప్లేస్ లో ఉంటే బీఆర్ఎస్, బీజేపీ కాంగ్రెస్ తో పోటీ పడ్డాయి. ఈ క్రమలో బీఆర్ఎస్‌కు భారీ నష్టం జరిగింది. ఈ పరిణామాలు బీజేపీకి భవిష్యత్ సూచికలు పంపుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ ఎంత బలహీనం అయితే బీజేపీ అంత బలం పుంజుకుంటుందని అంచనా వేస్తున్నారు.

### బీఆర్ఎస్ ను బలహీన పరిస్తే బీజేపీనే ప్రత్యామ్నాయం

కాంగ్రెస్ అధికార పార్టీగా ఉన్నందున తెలంగాణలో ఆ పార్టీకి ఢోకా ఉండదు. ఆ పార్టీతో పోటీ పడే పార్టీనే ఇప్పుడు ఖరారు కావాల్సి ఉంది. ఇప్పటి వరకూ అయితే బీఆర్ఎస్ ఉంది. ఇక ముందు బీఆర్ఎస్ ఉంటుందా లేదా అన్నది మాత్రంమ చెప్పలేము. ఎందుకంటే బీఆర్ఎస్ బలహీనపడితే బలపడితే తామేనని బీజేపీకి క్లియర్ గా అర్థమైన తర్వాత వారు చేసే రాజకీయాలు వారు చేయకుండా ఉండరు. తెలంగాణలో అధికారం అనేది బీజేపీ దీర్ఘ కాలిక లక్ష్యం. దక్షిణాదిలో బలపడటానికి ఆ పార్టీ అన్ని రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంది. అందుకే వచ్చే ఒకటి రెండేళ్లలో ముఖ్యంగా పార్లమెంట్ ఎన్నికలు అయిపోయిన తర్వాత.. బీజేపీ తెలంగాణలో తన కార్యాచరణను పూర్తి స్థాయిలో అమలు చేసే అవకాశం ఉంది. ఈ కార్యాచరణ నుంచి తమను తాము కాపాడుకోవడానికి బీఆర్ఎస్ చీఫ్ చాలా కష్టపడాల్సి ఉంటుంది.

# ఓడినా కేసీఆర్ మళ్లీ అదే పొరపాటు

## - ఇలా అయితే కష్టమే

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అధికార బీఆర్ఎస్‌ను ఓడించారు. హ్యాట్రిక్ విజయం సాధించి రాజకీయ చరిత్రను తిరగ రాస్తామని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రకటించారు. కానీ ఓటర్ల తీర్పు ఇందుకు విరుద్ధంగా వచ్చింది. కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారు. ఫలితాలు వచ్చిన వెంటనే కేసీఆర్ ప్రగతి భవన్ ఖాళీ చేసి ఫామ్‌హౌస్‌కు వెళ్లిపోయారు. వాస్తవంగా బీఆర్ఎస్‌పై ప్రజల్లో పెద్దగా వ్యతిరేకత లేదు. పట్టణ ఓటర్లు బీఆర్ఎస్‌కే మద్దతుగా నిలిచారు. రంగారెడ్డి, హైదరాబాద్ ఓటర్లు బీఆర్ఎస్‌కే ఓట్లు వేశారు. కానీ, కేసీఆర్ అధికారంలో ఉండగా చేసిన పొరపాటునే ఓడిన తర్వాత చేశారు.

### ఫామ్‌హౌస్ సీఎంగా

కేసీఆర్‌కు తెలంగాణలో ఫామ్‌హౌస్ సీఎంగా ముద్రపడింది. అధికారంలో ఉన్నన్నినాళ్లు సచివాలయానికి రాలేదు. కొత్త సచివాలయం నిర్మిచంకున్నా కొటి రెండుసార్లు మాత్రేమ వచ్చారు. అధికార యంత్రాంగాన్ని తన ఫామ్ హౌస్‌కు రప్పించుకోవడం, మంత్రివర్గ సమావేశాలు కూడా ఫామ్‌హౌస్‌లో నిర్వహించడంతో ప్రజలు కూడా ఫామ్‌హౌస్ సీఎం అని ఫిక్స్ అయ్యారు. కాళేశ్వరం నీళ్లు ఫామ్‌హౌస్‌కు మళ్లించారని, నాణ్యతలోపంతో నిర్మించి కమీషన్లు దండుకున్నారని నమ్మారు. దీంతో గ్రామీణ ఓటర్లు ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించారు. అయితే ఓడిన తర్వాత వైఫల్యాలపై సమీక్ష చేసుకోవాల్సిన కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు వెళ్లడం ఇప్పుడు క్యాడర్‌లో ఆత్మస్థైర్యాన్ని మరింత దెబ్బతీసింది.

### ఇలా ఉంటే కష్టమే..

పార్టీ అధినేతగా క్యాడర్‌తో ధైర్యం నింపాల్సిన నేత.. ఫామ్‌హౌస్‌కు పరిమితం కావడంపై విమర్శలు వస్తున్నాయి. కనీసం బీఆర్ఎస్ భవన్‌కు కూడా రావడం లేదు. గెలిచిన, ఓడిన ఎమ్మెల్యేలను తన ఫామ్‌హౌస్‌లోనే కలుస్తున్నారు. దీంతో పార్టీ క్యాడర్‌లో ఆందోళన నెలకొంది.

అయినా ఇవేమీ పట్టించుకోవడం లేదు. మరోవైపు ఆరు నెలల్లో లోక్‌సభ ఎన్నికలు రానున్నాయి. ఈ తరుణంలో కేసీఆర్ బయటకు రావాల్సిన అవసరం ఉంది. చేసిన పొరపాట్లు ఇకపై చేయమని ప్రజలవద్దకు వెళ్లాలి. లోక్‌సభ ఎన్నికల్లో తమ అభ్యర్థులను గెలిపించాలని కోరాలి. అప్పుడే బీఆర్ఎస్‌కు ఆదరణ పెరుగుతుంది. లేని పక్షంలో లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇలాంటి ఫలితాలే వస్తాయి.

### లోక్‌సభ ఎన్నికల్లో ఓడితే..

ఇక లోక్‌సభ ఎన్నికల్లో ఓడితే బీఆర్ఎస్ మనుగడే



ప్రశ్నార్థకమవుతుంది. కేటీఆర్, హరీశ్‌రావు, కవిత రాజకీయ ఉనికి కోలోపవాల్సి ఉంటుంది. ఎన్నికల్లో కనీసం పది స్థానాలు గెలిస్తేనే వచ్చే ఐదేళ్లలో బీఆర్ఎస్ ఉనికి ఉంటుంది. రెండు మూడు గెలిస్తే కేసీఆర్ శాశ్వతంగా ఫామ్‌హౌస్‌కే పరిమితం కావాల్సి ఉంటుంది.

# ఉట్పల్లి గ్రామం నుంచి జోరుగా మొరం త్రవ్వకాలు

## - మొరం త్రవ్వకాలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం





**బోధన్ (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం ఉట్పల్లి గ్రామం సరిహద్దు ప్రతిరోజు మొరం త్రవ్వకాలు జోరుగా జరుగుతుందని మొరం రవాణా జరుగుతుందని, అక్రమంగా త్రవ్వకాలు చేసిన మొరాన్ని బోధన్ పట్టణంతోపాటు పలుచోట్ల భారీరేట్లకు విక్రయిస్తూ మొరం మాఫియాధాలు భారీగా సొమ్ము చేసుకుంటున్నారని పలువురు మండిపడుతున్నారు భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని ప్రజలు వాపోతున్నారు. కొంతమంది ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసుకుని అక్రమంగా మొరం త్రవ్వకాలు భారీగా చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. అనేక ఏళ్ల నుంచి గ్రామ సరిహద్దు నుంచి మొరం త్రవ్వకాలు భారీగా జరుగుతున్నాయని, దీనిపై దృష్టి పెట్టాల్సిన సంబంధిత శాఖ అధికారుల జాడ కనుమరుగైందని పలువురు మండిపడుతున్నారు ఈ సందర్భంగా తహసిల్దార్ గంగాధర్ను చరవాణి ద్వారా వివరణ కోరగా తాము ఎన్నికల డ్యూటీలో బిజీగా ఉన్నామని, తమ వద్ద సిబ్బంది లేరని, విషయం తమ దృష్టికి రాలేదని ఎవరు కూడా పర్మిషన్ తీసుకోలేదని అన్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వాలని సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా 100 కు డయల్ చేలగా బోధన్ పోలీసులు మాట్లాడం జరిగింది, త్రవ్వకాలను మొరం రవాణాలను , అమ్మకాలను ఆపించేలా చర్యలు తీసుకుంటామని ఆపి వేయిస్తామని ఫోన్ ద్వారా తెలిపారు.

# భారత రాజ్యాంగం ఎంతో గొప్పది : తమిళిసై



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ప్రపంచంలోనే భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని తెలుగు తల్లి విగ్రహం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ..అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు ఎంతో గొప్పవన్నారు. ముఖ్యంగా మహిళల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని చెప్పారు. మహిళల అభివృద్ధే నిజమైన అభివృద్ధి అన్న అంబేద్కర్ మాటలను గుర్తు చేశారు.

# కాంగ్రెస్ అగ్రనేతలను కలిసిన రేవంత్‌రెడ్డి



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** తెలంగాణకు కాబోయే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతున్నది. కాంగ్రెస్ హైకమాండ్ నుంచి పిలుపు రావడంతో బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి.. వరుసగా అగ్ర నేతలతో భేటీ అవుతున్నారు. ఇవాళ ఉదయం కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ గౌరవాధ్యక్షురాలు సోనియాగాంధీ, అగ్ర నేత రాహుల్‌గాంధీ, పార్టీ జాతీయ కార్యదర్శి ప్రియాంకాగాంధీలతో ఆయన సమావేశమయ్యారు. తనను సీఎల్పీ నేతగా ప్రకటించిన నేపథ్యంలో వారికి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రేపు (గురువారం) హైదరాబాద్‌లో జరగబోయే తన ప్రమాణస్వీకారానికి వారిని ఆహ్వానించారు. అదేవిధంగా రాష్ట్రంలో మంత్రివర్గం కూర్పు, ఇతర అంశాలపై కూడా రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ హైకమాండ్ నేతలతో చర్చించారు. గురువారం రాష్ట్ర రాజధానిలోని ఎల్బీ స్టేడియంలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆ మేరకు రాష్ట్రంలోని ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# కాంగ్రెస్ ఏడాది మాత్రమే అధికారంలో ఉంటుంది



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణలో బీజేపీకి 8 స్థానాలు ఇచ్చినందుకు ప్రజలకు గోషామహల్ ఎమ్మెల్యే కె. రాజాసింగ్ కృతజ్ఞతలు తెలిపారు. మోసం చేసిన కేసీఆర్‌ను ప్రజలు ఫాంహౌస్ కు పంపించేశారని ఎద్దే వా చేశారు. రాజ్యాంగాన్ని మార్చేస్తానన్న కేసీఆర్‌నే ప్రజలు మార్చారని గుర్తు చేశారు. బుధవారం రాజా సింగ్ మీడియాతో మాట్లాడారు. ఏడాది తర్వాత తెలం గాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు జరుగుతున్న వేళ రాజాసింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకు న్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ రోజులు ప్రభుత్వాన్ని నడపలేదని అన్నారు. ఒక్క ఏడాదికి మించి కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదని, ఆ తర్వాత బీజేపీ ప్రభుత్వం వస్తుందని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం అని అన్నారు. కేసీఆర్ సీఎంగా దిగిపోతూ రాష్ట్రానికి గుంతలు పెట్టి వెళ్లారని, వాటిని పూడ్చడానికే కాంగ్రెస్ కు సరిపోతుందని అన్నారు. పైగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలంటే మరిన్ని అప్పులు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఇవన్నీ భరించలేక కాంగ్రెస్ పార్టీలో కల్లోరం రేగి దిగిపోతుందని అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భం గా తాము ఆ యన విగ్రహానికి నివాళి అర్పించామని అన్నారు. ఇలా గే ప్రతి కార్యాలయంలోనూ నివాళి అర్పిస్తామని అన్నా రు. మరి మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు అంబేద్కర్ కు ఒక్కసారి కూడా నివాళి అర్పించలేదని అన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588